

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పదవతరగతి రాస్తున్న విద్యార్థులందరికి శుభాకాంక్షలు. మీరు పరీక్షలతో మంచి విజయం సాధించి, గొప్ప సంకల్పంతో జీవితంలోని కొత్తదశలోకి ప్రవేశించండి. విద్యార్థులు అందరూ విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## యువగళంతో బద్దలైన తోపుదుర్తి పాపాల పుట్ట!

### పాదయాత్ర సాక్షిగా బట్టబయలు చేసిన లోకేష్

యువగళంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అడుగడుగునా వైసిపి ఎమ్మెల్యే ఆ పార్టీనేతల అక్రమాల చిట్టా విప్పుతుండటంతో వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇటీవల రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన యువనేత ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరులు చేసిన అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టారు. తోపుదుర్తి అవినీతి ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఎన్నికల సమయంలో తమవద్ద డబ్బులు లేవని, రాజకీయం కోసం ఇల్లు అమ్ముకుంటున్నానని నటించిన తోపుదుర్తి ఈ నాలుగేళ్లలో రూ. 1,000 కోట్ల అక్రమార్జన చేశారు. పాలడైరీ పేరిట పేద ఆడవాళ్ళ రక్తం పీల్చి వాళ్ళ కష్టార్జితం ఒక్కొక్కరి నుంచి రూ.10వేల చొప్పున 10 కోట్లు వసూలు చేసి, ఆ డబ్బులతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాప్తాడు మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో అప్పటి మంత్రి పరిటాల సునీతమ్మ జాకీ పరిశ్రమను రప్పించి. 6వేలమంది మహిళలకు ఉద్యోగాలిచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే తోపుదుర్తి రూ.15కోట్ల కమీషన్




ఆకాశమంత అవినీతి

డిమాండ్ చేయడంతో జాకీ పరిశ్రమ తెలంగాణా తరలిపోయింది. దీంతో జాకీ పరిశ్రమకు భూములిచ్చిన రైతులతోపాటు వేలాది మహిళల ఉసురు పోసుకున్నారు ఎమ్మెల్యే తోపుదుర్తి.

నియోజకవర్గ పరిధిలో ఏ రియల్ ఎస్టేట్ వ్యాపారి లే అవుట్ వేయాలన్నా వ్యాపారుల నుంచి ఎకరాకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నారు. కరోనా తర్వాత వ్యాపారాలు లేక కొంతమంది అప్పుల పాలవగా,

**వాస్తవాలు తెలుసుకొని విస్తుబోతున్న రాప్తాడు ప్రజలు**

**తోపుదుర్తి సోదరుల గుండెల్లో రైళ్లు... రాప్తాడులో కలకలం!**

**15 కోట్ల కమిషన్ కోసం 6వేలమంది మహిళల నోట్లో మన్ను**

**దోపిడీ సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లోనూ విలాసవంతమైన భవనాలు**

**రాయలసీమలో ప్రకంపనలు సృష్టిస్తున్న యువగళం**

మరికొంతమంది కప్పం కట్టలేక ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. రాప్తాడు ప్రాంతంలో మట్టి, కంకర, ఇసుక ఏది కావాలన్నా తోపుదుర్తి సోదరులకు కప్పం కట్టాల్సిందే. చివరకు వాటి రవాణాకు వారి టిప్పర్లనే కిరాయికి తీసుకోవాలి. తాము దోచుకున్న పాపపు సొమ్ముతో అనంతపురం శ్రీకంఠం సర్కిల్లో రూ. 70 కోట్ల విలువ చేసే భవనాన్ని తోపుదుర్తి తాజాగా కొనుగోలు చేశారు. గోవిందంపల్లి రింగ్ రోడ్డు దగ్గర పేద బ్రాహ్మణులను బెదిరించి తోపుదుర్తి సోదరుడు రాజారెడ్డి 50 కోట్ల విలువ చేసే ఆస్తిని కబ్జాచేశాడు. ఎమ్మెల్యే మరో సోదరుడు తోపుదుర్తి చందు

11లో

## వైసీపీ భూదందాలు అన్నింటిపై సిట్ వేస్తాం

### నారా లోకేష్ వెల్లడి

* ప్రభుత్వాలు మారినా పరిశ్రమలకు ఇబ్బందిలేకుండా చట్టం
* రెండు బటన్ ల సిఎం జగన్
* ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు
* రాప్తాడు కు జాకీ కంటే పెద్ద పరిశ్రమ తీసుకోస్తాం
* మహిళలతో ముఖాముఖి లో నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే వైసీపీ హయాంలో జరిగిన భూ అక్రమాలు అన్నింటిపైనా సిట్ వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వాలు మారినా వచ్చిన పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా బలమైన చట్టం తీసుకు వస్తామని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ధర్మవరం నియోజకవర్గం కృష్ణంరెడ్డిపల్లి లో

11లో



## చంద్రబాబు మంచి అడ్మినిస్ట్రేటర్:

### రాష్ట్రపతి ప్రశంస

చంద్రబాబు నాయుడు మంచి అడ్మినిస్ట్రేటర్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. ఒరిస్సాలో తుపాను సంభవించినప్పుడు చంద్రబాబు ఎంతగానో సహకరించారని

2లో



ఊ.. పట్టు, దొంగ ఓట్లు ఎందుకు వేయించలేదు? ఎమ్మెల్సీలను ఎందుకు గెలిపించలేదు!?

## టిడిపి హయాంలోనే అసలైన సంక్షేమం

* నాడు ఎన్టీఆర్ .. నేడు చంద్రబాబు
* ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం
* ఓట్లు కురిపించే తాయిలంగా చూస్తున్న వైసీపీ
* ప్రస్తుతం ప్రచారనికే పరిమితమైన సంక్షేమం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సంక్షేమానికి సరికొత్త కోణం ఆవిష్కృతమయింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా సంక్షేమం అమలు జరిపిన ఘనత టిడిపికే దక్కుతుంది. సంక్షేమ ప్రదాతగా నాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు నాయుడులు ప్రజాహృదయాలలో చిరస్థానం పొందారు. సంక్షేమం అంటే తాయిలాలు పంచి చేతులు



దులుపుకోవడమేనా? కొన్ని రాజకీయ పార్టీలు సంక్షేమానికి, తాయిలాల పంపిణీకి మధ్య గీతని

11లో

చైతన్యరథం

# వైఎస్సాసుర రక్తచరిత్ర..టిడిపి అక్షరచరిత్ర

-వైఎస్ మనుషుల చేతిలో 2004లో తగరకుంట ప్రభాకర్ దారుణహత్య
- ఎన్టీఆర్ మోడల్ స్కూలులో చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు
- ప్రభాకర్ పిల్లల్ని చదివించి ప్రయోజకుల్ని చేసిన తెలుగుదేశం పార్టీ
- నారా లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన తగరకుంట ప్రభాకర్ కుమార్తె శ్రావణి



ఫ్యాక్షన్ కక్షలకు పచ్చని చెట్లను నరికిన మాదిరిగానే, వైఎస్ కుటుంబం కత్తులతో ఎన్నో జీవితాలని కడతేర్చారు. తుపాకులతో తుదముట్టించారు. వైఎస్సాసుర రక్తచరిత్రలో టిడిపి నేత తగరకుంట ప్రభాకర్ హత్య



కూడా ఒకటి. 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ తన చేతికి మట్టి అంటకుండా ఎక్కడికక్కడే ప్రత్యర్థుల్ని నిర్ధాక్షిణ్యంగా చంపించేశారు. వైఎస్ కక్షల కాటుకి తగరకుంట ప్రభాకర్ బలైపోయారు. అనాథలైన పిల్లల బాధ్యత తెలుగుదేశం తీసుకుంది. ప్రభాకర్ కుటుంబంలో ఆరుగురు పిల్లలని ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే ఎన్టీఆర్ మోడల్ స్కూలులో చేర్పించారు. అందరూ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారు. వీరిలో నలుగురు సాఫ్ట్ వేర్ జాబ్స్ చేస్తున్నారు. అందరి కంటే చిన్న అమ్మాయి శ్రావణి బెంగళూరులో జాబ్ సంపాదించి, వర్క్ ఫ్రం హెూం చేస్తోంది. యువగళం





పాదయాత్రలో నారా లోకేష్‌ని కలిసి తమ కుటుంబానికి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీకి, విద్యాబుద్ధులు నేర్పించిన ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌కి రుణ పడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసింది. వైఎస్ మనుషులు చేసిన దారుణానికి ప్రతీకారంగా కత్తి పట్టాల్సిన ప్రభాకర్ పిల్లలతో కలం పట్టించింది తెలుగుదేశం పార్టీ. ప్రాణాలు పోయాల్సిన డాక్టర్ అయి



ఉండీ ప్రాణాలు తీస్తూ వెళ్లారు వైఎస్. తమ తండ్రుల్ని, ఇంటి పెద్దల్ని కోల్పోయిన పిల్లలు మళ్లీ ఆ ఫ్యాక్షన్ విషపు సంస్కృతి వైపు వెళ్లకుండా విద్య వైపు మరలించి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది ప్రయోజకుల్ని చేసింది చంద్రబాబు.



## వ్యవసాయం లాభసాటి చేసేలా ప్రణాళిక

### నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ధర్మావరం నియోజకవర్గం ముష్టూరు లో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అసమర్థ, చేతగాని విధానాలతో అన్నదాతలకు మరణశాసనం రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక రైతు ఆత్మహత్యల్లో దేశం మొత్తమ్మీద రాష్ట్రం 3వస్థానంలో ఉందన్నారు. మళ్లీ ఇప్పుడు మోటార్లకు మీటర్ల పేరుతో రైతాంగం మెడకు ఉరితాడు బిగించాలని చూస్తున్నాడని చెప్పారు. గతంలో రైతులపై రూ.70వేలు ఉన్న సగటు అప్పు, వైసిపి ప్రభుత్వం నిర్వాకం కారణంగా రూ.2.5లక్షలకు పెరిగి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి ఉండగా రాయలసీమ రైతులకు 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేసినట్టు చెప్పారు. రైతులకు రుణమాఫీ అమలుచేయడమేగాక రాయితీపై యంత్రపరికరాలు, ఎరువులు, పురుగుమందులు అందజేశామన్నారు. రైతుల సంక్షేమాన్ని కాంక్షించే చంద్రన్నను సిఎం చేసేందుకు మీ వంతు సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## టిడిపి అధికారంలోకి రాగానే పెద్దఎత్తున పరిశ్రమలు

### సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో నారా లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే పెద్ద ఎత్తున కంపెనీలు రాష్ట్రానికి వస్తాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం సంజీవపురం లో వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన అవసరం లేకుండా అన్నిరకాల పరిశ్రమలను పెద్ద ఎత్తున రాష్ట్రానికి తీసుకొస్తామని చెప్పారు. బాబు అంటే బ్రాండ్ హైదరాబాద్ లో చేసి చూపించాం. ఐటిలో ఏపిని ఇతర రాష్ట్రాలకు దీటుగా నిలబెడతామని వెల్లడించారు. టిడిపి హయాంలో ఐటి కంపెనీలు రాష్ట్రానికి తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డామని చెప్పారు. తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకను కాదని మీ రాష్ట్రానికి ఎందుకు రావాలి అని అడిగే వారు. వాళ్ళకి నేను ఒకటే చెప్పేవాడిని, మీ కంపెనీల్లో పనిచేస్తున్న ఎక్కువ శాతం మంది ఏపి వాళ్ళే ఉన్నారు కాబట్టి, మా రాష్ట్రంలో సెంటర్ ఏర్పాటు చెయ్యాలని అడిగేవాడిని అని వివరించారు. కంపెనీ ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు, రాయితీలు అన్ని వేగంగా ఇవ్వడం వల్లే హెచ్ సిఎల్, జోహెూ, కాండ్యుయెంట్, పై డేటా సెంటర్ లాంటి పెద్ద కంపెనీలు వచ్చినట్లు తెలిపారు. టిడిపి హయాంలో భౌగోళికంగా ఉన్న ప్రయోజనాల దృష్ట్యా ఒక్కో జిల్లాకి సంబంధిత పరిశ్రమలు తీసుకొచ్చాం.రాయలసీమ ను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా ప్రమోట్ చేసాం. ఉత్తరాంధ్ర లో ఎక్కువగా ఐటి కంపెనీలను ప్రోత్సహించాం.అని లోకేష్ వారికి వివరించారు.

## అధికారంలోకి రాగానే జీవో నెం.77 రద్దు

### నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పిజి విద్యార్థులకు గొడ్డలిపెట్టులా మారిన జిఓ నెం.77ను రద్దుచేసి పాత ఫీ రీఎంబర్స్ మెంట్ ను పునురుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజకీయాలతో సంబంధం లేని ఉన్నత విద్యావంతులను విసిలుగా నియమిస్తామని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం రాప్తాడు సమీపంలోని ఎస్ కె యునివర్సిటి వద్ద ఎఐఎస్ఎఫ్ కు చెందిన విద్యార్థులు లోకేష్ కు సంఘీభావం తెలిపి వారి సమస్యలు గురించి విన్నవించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకేష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాల్లో సొంత మనుషులను జొప్పించి ఉన్నత విద్యావ్యవస్థను జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని విమర్శించారు. జిఓ నెం.77తో పిజి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా 50వేలమంది పేదవిద్యార్థులకు జగన్ అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు వివిధ పోటీపరీక్షలకు శిక్షణ తీసుకునేందుకు అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ను తిరిగి ప్రారంభిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో జాబ్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. కరోనా సమయంలో హాజరుశాతం లేక డిటైన్ కు గురైన విద్యార్థుల అడ్మిషన్ పునరుద్ధరించి పరీక్షలు రాసుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగుతున్న యువగళం పాదయాత్ర

-59వరోజు ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో యాత్ర
- ఎస్ కె యూనివర్సిటీ వద్ద యువనేతకు విద్యార్థుల సంఘీభావం
- అడుగడుగునా యువకుల కేరింతలు, మహిళల నీరాజనాలు
- నేడు అనంతపురం నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 59వరోజు (సోమవారం) ధర్మవరం, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కోలాహలంగా సాగింది. భారీ సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా యువగళం పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఎస్ కె యూనివర్సిటీ వద్ద యువనేతకు



అపూర్వస్వాగతం లభించింది. యువనేతపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ధర్మవరం నియోజకవర్గం ముష్టూరు క్యాంప్ సైట్ లో సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో సుమారు వెయ్యిమందికి పైగా



అభిమానులతో ఫోటోలు దిగిన యువనేత... అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా  దారిపొడవునా యువతీయువకులు కేరింతలు కొడుతూ యువనేతకు ఆహ్వానం పలకగా, మహిళలు నీరాజనాలతో స్వాగతించారు. ముష్టూరులో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు యువనేతను కలిసి



తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. సంజీవపురంలో ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఈ ప్రాంత సాఫ్ట్ వేర్ ఉద్యోగులు లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని యువగళానికి సంఘీభావం తెలిపారు. మధ్యాహ్నం కృష్ణంరెడ్డిపల్లి భోజన విరామ స్థలంలో మహిళలతో ముఖాముఖి సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. భోజన విరామానంతరం రాప్తాడు నియోజకవర్గంలో సాగిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా అనూహ్య స్పందన లభించింది. కృష్ణంరెడ్డిపల్లి, ఇటుకులపల్లిలో వేలాదిగా ప్రజలు రోడ్లవెంట నిలబడి యువనేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎస్ కె యూనివర్సిటీ వద్ద పెద్దఎత్తున విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు



పెద్దఎత్తున ప్రధాన రహదారిపైకి వచ్చి యువనేతకు సంఘీభావం తెలిపారు. పూల వర్షంతో లోకేష్ కు స్వాగతం పలికారు. ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి చెందిన ప్రతినిధులు యునేతను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు అండగా నిలుస్తామని చెప్పి అభివాదం చేసి ముందుకు సాగారు.  అనంతరం రాప్తాడు పంచాయితీ పనగల్ రోడ్డు సమీపాన విడిది కేంద్రానికి చేరుకున్నారు. యువగళం పాదయాత్ర 60వరోజు అనంతపురం నగర పరిధిలో కొనసాగనుంది.



# టిడిపి హయాంలోనే అసలైన సంక్షేమం

మొదటి పేజీ తరువాయి..

చేరిపేసాయి. దీంతో సంక్షేమం పరిధి కుంచించుకు పోయింది. జీవన స్థితిగతులలో మార్పులు తీసుకు రావలసిన సంక్షేమం ఎన్నికలలో ఓట్లు కురిపించే తాయిలంగా కుంచించుకు పోయింది. సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు కేవలం ప్రచారానికే పరిమితం అవుతున్నాయి. అత్యధిక శాతం అనర్హుల జేబుల్లోకి చేరి కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతున్నది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, వంటి పథకాలు అప్పటి పరిస్థితుల్లో ప్రజల కనీస అవసరాలు తీర్చాయి. తెలుగు గ్రామీణ క్రాంతిపథం పేరుతో అమలు జరిపిన కార్యక్రమాలు ప్రజల మౌలిక అవసరాలు భర్తీ చేశాయి. మండల కమిషన్ సిఫార్సుల అమలు ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించటం వారిని పాలనలో భాగస్వామ్యం కల్పించేందుకు దోహదపడింది. కేవలం 50 రూపాయలకే హార్సు పవర్ విద్యుత్ అందించటం ద్వారా నిత్యం కరువు కాటకాలతో దయనీయ స్థితిలో వుండే మెట్టప్రాంతాలు జలకళ సంతరించుకున్నాయి. ఆ పథకం రైతాంగ జీవన వికాసానికి దోహద పడటమే గాక, వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంపుకు ఉపకరించింది. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించటం ద్వారా మహిళా సాధికారతకు సార్థకత చేకూరింది. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాల కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించటం ఆయా వర్గాల ఆర్థిక ఎదుగుదలకు దోహదపడింది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విదేశీ విద్య అభ్యసించేందుకు పలుకార్పోరేషన్ ల ద్వారా ఆర్థిక సహకారం అందించటం వారి జీవన ప్రమాణ స్థాయి పెరిగేందుకు తోడ్పడింది. రాష్ట్రంలో ప్రతిఒక్కరి జీవన ప్రమాణ స్థాయికి ఉపకరించే ఎన్నో సంక్షేమ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విజయవంతంగా అమలుజరిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ తరహా సంక్షేమ కార్యక్రమాలు అమలుజరుగుతున్న దాఖలాలు లేవు. సంక్షేమం పేరుతో అమలు జరుపుతున్న పథకాలు అన్నీ జనాకర్షణ కే పరిమితం అవుతూ ప్రచారార్భాటాలకే ఉపయోగపడుతున్నాయి. అంతేగాక సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న మోసం బట్టబయలవుతోంది. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందే దిశగా సంక్షేమ పథకాలు అమలు జరుగాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుంది అనే అభిప్రాయం ఇప్పుడిప్పుడే ప్రజానీకంలో వ్యక్తం అవుతున్నది. ఇది కేవలం జనాభిప్రాయమే కాదు. చరిత్ర చెబుతున్న వాస్తవం.



# యువగళంతో బద్దలైన తోపుదుర్తి పాపాల పుట్ట!

మొదటి పేజీ తరువాయి..

హైదరాబాదులో 15 కోట్ల విలువ చేసే ఇంద్ర భవనం లాంటి భవంతి నిర్మించారు. ఒకప్పుడు కారు డీజిల్ కు కూడా డబ్బులు లేలది చెప్పిన ఎమ్మెల్యే తోపుదుర్తి ఈరోజు అనంతపురం నుంచి రాప్తాడు వెళ్లి వచ్చినంత ఈజీగా విలాసవంతమైన విమానాల్లో హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్, గోవా, ఢిల్లీ, బాంబే, చెన్నై నగరాలకు షికార్లు చేస్తూ జల్సాలు చేస్తున్నారు. చిక్కబల్లాపూర్ సమీపంలోని ఈషా ఫౌండేషన్ దగ్గర ఇటీవల 60 ఎకరాల కొబ్బరి తోటను ఎమ్మెల్యే తోపుదుర్తి కొనుగోలు చేశారు. ముంబైలో రూ.80 కోట్లతో అంధేరీ ప్రాంతంలో విలాసవంతమైన కమర్షియల్ బిల్డింగ్ కొనుగోలు చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఉమ్మడి అనంతపురం జిల్లాను తోపుదుర్తి సోదరులు బందిపోట్ల మాదిరి దోచుకుంటున్నారు. తోపుదుర్తి సోదరుల అవినీతిని ప్రశ్నించిన సొంతపార్టీ నేతలను కూడా ఎమ్మెల్యే వేధింపులకు గురిచేస్తున్నారు. పేదల ఇళ్ల నిర్మాణ కాంట్రాక్ట్ ను తీసుకున్న తోపుదుర్తి వారి కంపెనీ రాక్రీట్ ఒక్కొక్క లబ్దిదారుడి పునాదికి 75 వేల చొప్పున రూ.280కోట్లు దోచుకుంది. ఎమ్మెల్యే తోపుదుర్తి బెంగళూరు యలహంక లో రూ. 33 కోట్లతో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారు. వైజాగ్ సీతమ్మధారలోని కమర్షియల్ భవనం కొనుగోలుచేశారు. కొంతమంది పోలీసు అధికారులను తన పాపాల్లో భాగస్వాములుగా చేసుకుని బెదిరింపులు, పంచాయతీలు చేస్తూ నాలుగేళ్లలో వందల కోట్ల ఆస్తులు పోగేసుకున్నారు. రాప్తాడు నియోజకవర్గాన్ని తోపుదుర్తి సోదరులు కేకుముక్కల్లా పంచుకుని పీల్చి పిప్పి చేస్తున్న విషయాన్ని ఇటీవల నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన లోకేష్ ఆధారాలతో సహా బయటపెట్టడంతో నియోజకవర్గంలో కలకలం చెలరేగింది.

# వైసీపీ భూదందాలు అన్నింటిపై సిట్ వేస్తాం

మొదటి పేజీ తరువాయి..

మహిళలతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. మహిళలు లేవనెత్తిన సమస్యలపై లోకేష్ స్పందించారు. జగన్ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు పెంచారు. ఆర్టీసి ఛార్జీలు 3 సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపి నంబర్ 1. ఇక ఇంటి పన్ను పెంచారు. చెత్త పై పన్నేసారు. జగన్ బాదుడు కి ప్రజలు బ్రతకలేని పరిస్థితి వచ్చిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులను ప్రక్షాళన చేస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. జగన్ రెండు బటన్ల సిఎం అని విమర్శించారు. బల్ల పైన బటన్ నొక్కితే పది రూపాయిలు మీ అకౌంట్ లో పడతాయి. బల్ల కింద ఉన్న బటన్ నొక్కితే 100 రూపాయలు మీ అకౌంట్ నుండి పోతాయని చెప్పారు. మహిళలు మాట్లాడటం మొదలు పెడితే తాడేపల్లి ప్యాలస్ పిల్లి రాష్ట్రం వదిలి పారిపోవడం ఖాయమని హెచ్చరించారు. జగన్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని నమ్ముకున్నాడు. నేను అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని నమ్ముకున్నాను అని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొస్తాం. 77 జిఓ తీసుకొచ్చి, పీజీ చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వన్ టైం సెటిల్మెంట్ ద్వారా కాలేజీలకు ఫీజులు చెల్లించి అందరికీ సర్టిఫికేట్లు ఇప్పిస్తాం. అని వివరించారు. మహిళలకు ఆస్తి లో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా ఏర్పాటు చేసింది చంద్రబాబు. టిడిపి హయాంలో 8,500 కోట్ల డ్వాక్రా రుణాలను మాఫీ చేశామని చెప్పారు. పసుపు కుంకుమ కార్యక్రమం ద్వారా మహిళలకు 10,000 కోట్లు ఇచ్చాం. 2500 కోట్లు అభయహస్తం డబ్బులు కొట్టేసింది జగన్ అని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మహిళలకు కల్పిస్తాం. మహిళా ఆటో డ్రైవర్ల ను ఆదుకుంటాం. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం. పన్నులు తగ్గిస్తాం. ఫైన్ల వేధింపులు లేకుండా చేస్తామని వెల్లడించారు. 45 ఏళ్లకే పెన్షన్ అని బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అని జగన్ మోసం చేశాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తరువాత ఓట్లు అడుగుతా అని ఇప్పుడు విషం కంటే ప్రమాదకరమైన మందు తయారు చేసి అమ్ముతున్నారు. మద్యం అమ్మకాలను ఆదాయంగా చూపించి 25 వేల కోట్ల అప్పు తెచ్చాడు జగన్. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి అని మోసం చేశారు. దిశ చట్టం పెద్ద మోసం. అసలు చట్టమే లేకుండా పోలీస్ స్టేషన్లు ప్రారంభించారు. ఒక్క కేసులో కూడా నిందితులకు శిక్ష పడలేదు అని లోకేష్ వివరించారు. జగన్ వాలంటీర్ వాసు ని ఇంటికి పంపి చంద్రబాబు సిఎం అయితే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు అని చెప్పారు. పండుగ కానుకలు, పెళ్లి కానుక, చంద్రన్న భీమా, పెన్షన్ 2 వేలకు పెంపు, అన్న క్యాంటీన్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి అని తెలిపారు. జగన్ గెలిచిన తరువాత 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడన్నారు. సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసింది టిడిపి అని చెప్పారు. జగన్ కి తెలిసింది జైలు మాత్రమే. అందుకే ఆయన సిఎం అయిన వెంటనే కంపెనీలను బెదిరించి పక్క రాష్ట్రానికి తరిమేశాడు. అమరరాజా, రిలయన్స్, జాకీ ఇలా అనేక కంపెనీలు జగన్ వేధింపులు తట్టుకోలేక పారిపోయాయి. 6 వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇచ్చే జాకీ పరిశ్రమను రాప్తాడు ఎమ్మెల్యే 15 కోట్లు డిమాండ్ చేసి పక్క రాష్ట్రానికి తరిమేశాడు. ఇప్పుడు ఆ భూమి ఎమ్మెల్యే కబ్జా చేశాడని ఆరోపించారు. కేవలం మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అనే ఉద్దేశంతోనే ఫాక్స్ కాన్ అనే సంస్థ తీసుకొచ్చి 14 వేల మంది మహిళలకు ఉద్యోగాలు కల్పించాం. ఇప్పుడు జగన్ చెత్త పాలన కారణంగా ఏపి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాప్తాడు కి జాకీ లాంటి మరో పెద్ద సంస్థ ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గనోరా వైరస్ కి వ్యాక్సిన్ చంద్రబాబు.ఒక్క జాకీ సంస్థ వెళ్లిపోవడం వలన 6 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కియా కూడా ఫేక్ కంపనీ అని జగన్ అన్నాడు. ఇప్పుడు అక్కడికి వచ్చి ఆ మాట అనే దమ్ము జగన్ కి ఉందా? జాకీ కోసం పోరాడిన వారి పై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు మాఫీ చేస్తామని లోకేష్ వెల్లడించారు.

**హిజ్రాలకు పెన్షన్ ల పునరుద్ధరణ**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హిజ్రాలకు మళ్లీ పెన్షన్ అమలు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. హిజ్రాలకు టిడిపి హయాంలో ఇచ్చిన పెన్షన్లు జగన్ ప్రభుత్వం రద్దు చేసింది అంటూ లోకేష్ వద్ద హిజ్రాలు. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి ఈ హామీ ఇచ్చారు. హిజ్రాలకి దేశంలోనే మొదటి సారిగా పెన్షన్ ఇచ్చింది టిడిపి ప్రభుత్వం. హిజ్రాలు సమాజంలో గౌరవంగా బ్రతకాలి అని పెన్షన్ ఇచ్చాం. జగన్ హిజ్రాలకు ఇచ్చే పెన్షన్ కూడా తీసేశారు అని చెప్పారు.

# ఉత్తరాంధ్ర

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా నిండిగా అందించాలి. కుటుంబంలో ఎవరైనా పెద్ద చనిపోతే చంద్రన్న భీమా ద్వారా రూ.5 లక్షలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకుంది. ఇప్పటి ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా ఇచ్చిన దాఖలాలు లేవు.

– కిమిడి కళా వెంకటరావు,మాజీ మంత్రి

## టిడిపి నాయకునిపై దాడికి తెగబడటం హేయమైన చర్య : కోండ్రు మురళి



పలాస మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ కుమార్ పై మంత్రి అప్పలరాజు అనుచర వైసీపీ నాయకులు దాడి చెయ్యడం ఏంటని ప్రశ్నిస్తూ,పలాస నియోజకవర్గంలో వైసీపీ నేతల బరితెగింపు రోజురోజుకూ పెచ్చు మీరిపోతున్నాయని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులే లక్ష్యంగా వైసీపీ తీరు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.తేదేపా నాయకుడిపై దాడికి తెగబడటం హేయమైనచర్య గా కోండ్రు దుయ్యబట్టారు. పలాస నియోజక వర్గంలో మంత్రి అప్పలరాజు కొత్తగా రాజకీ యాల్లోకి వచ్చి పులివెందుల రాజకీయాలను అవలంబిస్తున్నారన్నారు. మండల అధ్యక్షుడి పై మంత్రి ఆరోపించిన ఆరోపణ లకు ప్రతి సవాల్ విసురుతూ మంత్రి ని రాజీనామా చేయమంటే, ఆరోపించిన కొన్ని గంటల వ్యవధిలో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు అందరూ చూస్తుండగానే పలాస జాతీయ రహదారి రామ కృష్ణాపురానికి సమీపంలో లక్ష్మణ్ ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి తమ వాహనంతో ఢీ కొట్టి అతనిపై కర్రలు,ఇనుపరాడ్లతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు.ఇలాంటి డాడులకు తెగబడటం హేయమైన చర్యగా కోండ్రు అభివర్ణించారు. వైసీపీ ప్రభుత్వంలో ఉతారాంధ్రా అభివృద్ధికి నోచుకోక ముప్పై ఏళ్ళు వెనక్కు వెళ్లి పోయి సంక్షేమం అభివృద్ధి కి నోచుకోక కుంటిపడింద న్నారు. కేవలం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి వత్తాసు పలుకుతూ భజన చెయ్యడమే తప్ప ఉత్తరాంధ్రా అభివృద్ధి,సంక్షేమం కోసం కనీసం నిధులను తెచ్చుకోలేని ఉత్తరాంధ్రా మంత్రుల పరిస్థితి ఉందని మాజీ మంత్రి కోండ్రు విమర్శించారు.

## తాడికొండలో 2వరోజు సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర : తెనాలి శ్రావణ్‌కుమార్



సమాజమే దేవాలయం పెదప్రజలే నా దేవుళ్ళు అన్న అన్నగారి స్ఫూర్తితో నారా చంద్రబాబు ఆశయసాధనకై నారా లోకేష్ బాటలో తాడికొండ నియోజకవర్గంలో రెండవ రోజు గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ త్రెనాలి శ్రావణ్ కుమార్ నియోజకవర్గంలో వున్న ప్రతి ఒక్కరికి అండగా నేను వున్నాను అంటూ జగన్ రెడ్డి చేస్తున్న అన్యాయల్ని ఎండగడుతూ రాబోయేది మన చంద్రన్న ప్రభుత్వంమే మీ అందరికి అండగా నేను వున్న అంటూ కొనసాగుతున్న సామజిక న్యాయ చైతన్య పాద యాత్ర ఈ యాత్రలో పాల్గొని శ్రావణ్‌కి నన్నపనేని రాజకుమారి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రర్తలు పెద్దఏత్తున పాల్గొన్నారు.

## కంచి రామారావు మృతికి టిడిపి అధినేత సంతాపం

టీడీపీ సీనియర్ నేత కంచి రామారావు మృతికి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలియజేశారు. తిరుపూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రామారావు మృతి చెందారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా పనిచేసిన కంచి రామారావు సేవలను ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. రామారావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కంచి రామారావు భౌతికకాయానికి నివాళి : దేవదత్



తిరువూరు నియోజకవర్గం, తిరువూరు పట్టణం, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ కంచి రామారావు మరణ వార్త విని, వారి భౌతికకాయానికి పూలమాలలతో నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి శావల దేవదత్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేవదత్‌తో పాటు తాళ్లూరి రామారావు, మర్సకట్ల కుమార్, యండ్రాతి చంద్రం, మధు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కంచి రామారావు ఆత్మకు శాంతి కలగాలని. అలాగే కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## తీవ్ర సంక్షోభానికి దారితీస్తున్న జగన్ పాలన : జీవి ఆంజనేయులు



బొల్లాపల్లి మండలంలోని సరికొండ పాలెం గ్రామం,తండాల్లో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీ.వి ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి జగన్ రెడ్డి అరాచక పాలన తీవ్ర సంక్షోభానికి దారితీస్తుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. నిత్యవసర సరుకులు సహా ధరలు ఆకాశాన్ని అంటి సామాన్యుడు బతకడం కష్టపరంగా మారిందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని, రైతులను, కార్మికులను, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్ల వరకే పుడిసెల ప్రాజెక్టుకి గురించి ఊసే లేదని. అధికారం అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వందల కోట్ల రూపాయల అక్రమార్జనను పొందు తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.



పెదవేగి మండలం రాట్నల కుంట లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మరియు గ్రామ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల మండలం డి.భీమవరం పంచాయితీ మల్లవరం మావుళ్ళు నిమ్మలపాలెం గ్రామంలో అడ్డతీగల మండల అధ్యక్షులు జార్త వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యనిర్వక కార్యదర్శి సంఘం శ్రీకాంత్, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ మేడిశెట్టి శ్రీను, యూనిట్ ఇంచార్జ్ కామన కృష్ణమూర్తి, తిమ్మాపురం ఉపసర్పంచ్ అట్టా శ్రీను, అరకు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శితేలు చిన్న, అడ్డతీగల మండల యూత్ అధ్యక్షుడు చదువు రావకృష్ణ, కంట్రోజు శ్రీనివాసరెడ్డి, సదేల శ్రీనివాస్ రెడ్డి,ముర్ల రాజారెడ్డి, చదల రామకృష్ణారెడ్డి, సదేల ఈశ్వర్ రెడ్డి, పండ వీరబాబు,పోలురాజు ఈశ్వర్ రెడ్డి, చెక్క అబ్బులు, సత్తిసత్తిరెడ్డి, కట్రు రాఘవ ,వాణి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం బీసీ సెల్ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సమావేశానికి కొల్లు రవీంద్ర, బుద్ధ వెంకన్న , గంట శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి , దువ్వారపు రామారావు , గండి బాబ్జి పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపి 5ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.12 లక్షల ఉద్యోగాలు కల్పించింది. నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 6లక్షల మందికి 2 వేలు ఇచ్చిన ఘనత టీడీపీది. యువతను రోడ్డున పడేసిన ఘనత జగన్‌దే.

– గొల్లపల్లి సూర్యారావు,మాజీమంత్రి



# రాష్ట్రంలో వైసిపి పతనం ఖరారు : బడేటి చంటి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పతనం ఖరారైందని. జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఏలూరు 14,16వ డివిజన్ ల లో పోణంగి గ్రామం ఏటి వంతెన దగ్గర నుండి బడేటి చంటి పాదయాత్ర నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తోందో వివరించారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి పెద్దల సూచనలతో వైసిపి నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రశ్నించేవారిపై పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాడులు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. సైకో ముఖ్యమంత్రి సంక్షేమం ముసుగులో పేదల పొట్టకొడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. నియంతగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలితో అన్నివర్గాలు తీవ్రంగా



నష్టపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటే నమ్మి ఓట్లేస్తే అందరినీ నట్టేట ముంచుతున్నారని బడేటి చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన నాలుగున్నరేళ్ళలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి : రెడ్డి సుబ్రహ్మణ్యం

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామచంద్రపురం నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మరివాడ చిన్నికృష్ణ అధ్యక్షతన కె. గంగవరం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం దంగేరు గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ రావిపాటి గణేష్ చౌదరి, గ్రామపార్టీ అధ్యక్షులు వాసంశెట్టి దుర్గారావుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంపై చర్చించారు. అలాగే గ్రామాల వారీగా ఉన్న సమస్యలపై కూడా మాట్లాడారు. రాష్ట్ర పార్టీ



కార్యదర్శి నియోజకవర్గంలో కాకినాడ రామారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్.పి.టి.సి మేడిశెట్టి రవికుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ డిపాజిటర్లకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ బాధిత కుటుంబాలతో కలిసి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కానిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు, తదితరులు

## మాట ఇచ్చి మోసం చేసిన వైసిపి ప్రభుత్వం : యనమల శివరామకృష్ణన్

జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు,ఉద్యోగ అవకాశాలు,జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసపూరిత మాటల చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతను మోసం చేసాడని కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్ విలేకరుల సమావేశంలో అన్నారు. తుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా శివరామకృష్ణన్ మాట్లాడుతూ 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని, జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తా అని బూటకపు మాటలు చెప్పి మోసం చేసాడన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక, ఉద్యోగ నోటిఫికేషన్స్



ఇవ్వక, కొత్త పరిశ్రమలు రాక నిరుద్యోగ యువత భవిషత్ ప్రశ్నార్థకంగా మారిందని. ఉపాధి అవకాశాలు లేక ఈ మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో సుమారు 21575 వేలు మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీఎస్సీ నిర్వహించి 18 వేలు టీచర్స్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా నాయకుడిదేనని అన్నారు.

## అందని ద్రాక్షలా మారిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా మారాయని కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ



సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ అన్నారు. కొవ్వూరు నియోజవర్గ పార్టీ ఆఫీసులో మాట్లాడుతూ రాష్ట్రంలో యువత భవిష్యత్తు అంధకారంలో ఉంది అని ఇటీవల విశాఖపట్నంలో పెట్టుబడుదారుల సదస్సు పెట్టి నెల రోజులు గడుస్తున్నా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిన్ని, సూర్యదేవర రంజిత్, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాకు జయరాజు , రాజన్న శ్రీను,పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికి అన్న క్యాంటీన్ : జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట.ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం



వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు తంటికొండ దేవస్థానం మాజీ ఛైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) ఏర్పాటుచేసిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రెటరీ ఎండి కాజా నాగం వెంకటపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గృహ నిర్మాణ బిల్లులు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదప్రజలు : ఎమ్మెల్యే వేగుళ్ళ

గృహ నిర్మాణ బిల్లులు మంజూరు కాక 2308 మంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట కేపీ రోడ్డులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ రుణాలు యం.బుక్ రికార్డు చేసినవి, రికార్డు చేయలేనివి మొత్తం కలిపి సుమారు 35 కోట్ల రూపాయల ఉన్నాయని, అవన్నీ లబ్దిదారులకు ఎప్పుడు ఇస్తారో తోట త్రిమూర్తులు సమాధానం చెప్పలని అడిగితే, అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పకుండా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఇవ్వాల్సిన రుణాల విషయంలో రాజకీయాలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అడిగినదానికి సూటిగా తోట త్రిమూర్తులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.గత టీడీపీ ప్రభుత్వంలో తాను చేసిన అభివృద్ధికి, మండపేట పట్టణాన్ని ఒక యూనిట్ గా, ఒక్కొక్క మండలాన్ని ఒక్కొక్క యూనిట్ గా తీసుకొని విడుదల చేసే సత్తా తనకుందని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిపై నాలుగు యూనిట్లకు సంబంధించిన సమాచార జాబితా పత్రాలు విడుదల చేసే సత్తా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు వుందా అని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సవాల్ విసిరారు.

చైతన్యరథం



వైసిపి హయాంలో పోలవరం పనులు నత్త నవ్వుకునేలా ఉన్నాయి. ప్రాజెక్టు నిమిత్తం కేంద్రం నుంచి రూ.2.600 కోట్ల నిధులు రాబట్టుకోలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది.
- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

https://www.telugudesam.org/

# వైసిపిని రాష్ట్రం నుంచి తరిమికొడదాం : తంగిరాల



రాష్ట్రానికి పట్టిన చీడ.పీడ వై ఛీ పో పార్టీని ఓటుతో ఈ రాష్ట్రం నుంచి తరిమి తరిమి కొడదామని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య సోమవారం కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులు. క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో తెలుగుదేశం పార్టీ నందిగామ నియోజకవర్గ పరిశీలకులు శ్రీ కనపర్తి శ్రీనివాసరావు గారితో కలిసి సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగన్ ఒక అపరిచితుడు ఎప్పుడు ఏం చేస్తాడో తనకే తెలియదన్నారు. రాష్ట్రంలో నీచ. నికృష్ట పరిపాలన కొనసాగుతుందన్నారు. రోజు రోజుకు రాజకీయ పరిణామాలలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో యువత చంద్రన్న నాయకత్వాన్ని కోరుకున్నారని ఆమె తెలిపారు. జగన్ యువతకు 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఇస్తానని జనవరి 1న జాబ్ క్యాలెండర్లు ప్రకటిస్తానని చెప్పి యువతను మోసం చేశారని మండిపడ్డారు. చదువుకున్న చదువులకు సరైన ఉద్యోగాలు, ఉపాధి లేక యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయం ఆసన్నమైనది. ప్రతి ఒక్కరు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జగన్ ఈ నాలుగేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి, వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసి నియంత పాలనను కొనసాగించారని విమర్శించారు.

క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్లతో సమన్వయం చేసుకుంటూ హౌస్ మ్యాపింగ్. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ప్రజలలోకి తీసుకుని వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. వచ్చేది తెలుగుదేశ ప్రభుత్వమే. మరలా మన చంద్రన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం. ప్రతి ఒక్క పసుపు సైనికుడు ఎన్నికలు పూర్తయ్యే వరకు అహర్నిశలు శక్తివంచన లేకుండా కష్టపడదామని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: చదలవాడ



అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి.అరాచకాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని డా౹౹చదలవాడ అరవింద బాబు అన్నారు.ఆదివారం నరసరావుపేట పట్టణంలో 33 వార్డ్ బరంపేట నందు "ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా౹౹చదలవాడ మాట్లాడుతూ.. .ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 4 ఏళ్ల నుంచి ల్యాండ్.శాండ్.వైన్ మాఫియాతో కోట్లు కొల్లగొట్టారన్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న అవినీతి,అరాచకాల పట్ల ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని నియోజకవర్గం నుంచి తరిమికోడదాం అని ఎదురు చూస్తున్నారని చదలవాడ అన్నారు.

## సంక్షేమమా ..సంక్షోభమా?: వై వి ఆంజనేయులు



సత్తెనపల్లి(ముప్పాళ్ళ ): అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అప్పుల ఆంధ్రప్రదేశ్ కావాలో..అభివృద్ధి పథంలో పయనించే ఆంధ్రప్రదేశ్ కావాలో ప్రజలు నిర్ణయించాల్సిన సమయం ఆసన్న మైందని. ఎమ్మెల్సీల గెలుపుతో వైసిపి లో వణుకు మొదలైందని.ఇక తెలుగుదేశం పార్టీ గెలుపును ఇక ఎవరు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు పేర్కొన్నారు . ఆదివారం ముప్పాళ్ళ మండలం రుద్రవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వై వి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమం పేరుతో సామాన్య ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారన్నారు. సంక్షేమాన్ని బుచిగా చూపిస్తూ అభివృద్ధి మచ్చుకైనా లేకుండా రాష్ట్రాన్ని 20 ఏళ్ళ వెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎస్ సి. ఎస్ టి. బిసి. మైనారిటీ వర్గాల ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ తప్పుడు కేసులు పెడుతూ భయాందోళన గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని చూడలేదని, ఈ నాలుగేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేకపోగా అరాచకాలు పెరిగాయన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా పక్క రాష్ట్రాలు నవ్వుకునేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తెదేపా గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం ఆర్థికంగా, ఉద్యోగ కల్పన.పారిశ్రామికాభివృదిలో ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి చెందుతుందన్నారు.మనందరి ముందున్న ఏకైక లక్ష్యం ఒక్కటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవటం అని కార్యకర్తలు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ భాద్యులు వందనా దేవి , చౌట శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు.కటకం రామకృష్ణ పెద్దిరాజు .దేవేంద్రరావు .నడింపల్లి శేషయ్య నల్లబోతూ శ్రీను . కల్లూరి సుబ్బారావు.యార్లగడ్డ శ్రీను. యార్లగడ్డ ప్రసాద్. ముత్తినేని రామ కోటేశ్వరరావు సర్పంచ్ చంద్రశేఖర్ .మాజీ ఎంపీపీ పచ్చల నాగేశ్వరరావు .బందెల కోటి. గోగ్రపాటి కోటేశ్వరరావు నందిగం సాంబ , బోస్ , శేషు , గ్రామ పార్టీ నాయకులు .కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ మాసం భక్తి,పవిత్రతకి నిదర్శనం: కేశినేని




రంజాన్ మాసం సమాజంలోని భక్తి భావం, పవిత్రత, సేవా, సౌభ్రాతృతత్వం, సంప్రదాయం, కట్టుబాట్లకి నిదర్శనమన్నారు. విజయవాడ భవానిపురం ఈద్గా గ్రౌండ్స్ లో టీడీపీ నాయకులు ఎం.కే.బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ఇఫ్తార్ విందుకు ఎంపీ కేశినేని నానిపాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇదయత్ అంటే ముస్లిం సోదరులు తనతో పాటు పేద వారు ఐనా మరొకరికి సాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే విజయవాడలో రూ.145 కోట్లతో హజ్ హౌస్ నిర్మిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మసీదులు, వక్ఫ్ బోర్డ్ ఆస్తులు కాపాడి చిత్తశుద్ధిని నిరూపించుకున్న ఘనత టీడీపీదే అని అన్నారు.

## యువతకు న్యాయం చేసేది టిడిపినే : ప్రత్తిపాటి



రాష్ట్రంలో యువతకు న్యాయం చేసేది టిడిపినే అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా జనవరి 1వ తారీఖున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని. కానీ నాలుగేళ్ల నుంచి ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు.జాబ్ కేలండర్ పై వైసీపీ మంత్రులు. ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నిందారు. నెలకు 5 వేల రూపాయల వాలంటీర్ ఉద్యోగాలతో యువతని నిరాశ పరిచారని.రాష్ట్రంలో 6 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నారని , వారంతా ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారని అన్నారు.దీనికి కారణం జగన్ రెడ్డి చేతకాని పాలన కాదా అని నిలదీశారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందని. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టీచర్లు లేరని మండిపడ్డారు.ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీ హయాంలో విదేశీ విద్య పథకం ద్వారా పేద విద్యార్థుల విదేశాల్లో చదువుకునేవారని జగన్ రెడ్డి దాన్ని నిర్వీర్యం చేశారన్నారు.రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్.డీఎస్సీ.బీఈడీ చేసి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారడం జగన్మోహన్ రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనమన్నారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల అమరావతి ఆగిపోయింది. జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మూడు స్థానాలు గాను మూడు గెలిచి చూపించారని, యువత భవిష్యత్తు మారాలంటే తెలుగుదేశం తోనే సాధ్యమవుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు. మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు అన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

అంకెల గారడీతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం. యువతకు వాలంటరీల పేరుతో అరకొర జీతాలతో శ్రమదోపిడి. మెగా, భారీ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు లేవు. క్షేత్రస్థాయిలో అడ్రస్ లేని ఉపాధి కల్పన.

- పాశం సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే



## బడ్జెట్ కేటాయింపుల్లో యువతకు అన్యాయం : ముత్తుముల అశోక్‌రెడ్డి



యువతకు ఉపాధి కల్పించటంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం ముగిసిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ లో ఫేక్ పెట్టుబడులతో మోసం చేసిన ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా అంకెల గారడితో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించిందన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం వాటిని తరిమేసిందని, జాబ్ క్యాలెండర్ ద్వారా 2లక్షల 30 వేల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం హయాంలో 2018 -19 లో గ్రోత్ రేట్ 32.1 % శాతంగా ఉంటే, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సంఖ్య 2021-22 నాటికీ, మైనస్ 10.4% శాతానికి పడి పోయిందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో ఏపీలో విదేశీ పెట్టుబడులు అధికంగా ఉంటే, నేడు ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు కరువయ్యారన్నారు. ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ ధోరణి మారలేదని, ఉద్యోగాల కల్పన ఊసే లేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, రాష్ట్రంలో జగన్ మోసపు రెడ్డి ప్రభుత్వం అంకెల గారడీతో ఎన్నో రోజులు తప్పించుకోలేదని, రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## జన నీరాజనాల మధ్య సాగుతున్న కందుల పాదయాత్ర



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేపట్టిన పాదయాత్ర 8 వ రోజుకు చేరింది. ఈరోజు మేకల వారి పల్లి, ఓబయపల్లి, లక్ష్మక్క పల్లి, కొండారెడ్డిపల్లి, మంగలకుంటలో పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ప్రజలు ఎదురేగి స్వాగతం పలికారు. పాదయాత్రలో ఈరోజు ఓబాయ పల్లి నుండి లక్ష్మక్క పల్లి మార్గ మధ్యంలో భారీ వానను సైతం లెక్కచేయకుండా నారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణుల తో కలసి పాదయాత్ర చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లో పెట్టిన 100 కోట్లతోనే వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న రైతులకు అన్యాయం జరిగిందని 3500 కోట్లు వెలుగొండ ప్రాజెక్ట్ క పూర్తికి అవసరమని ఇక ఈ వైసీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయటం అసాధ్యమని తేలిందని అందువల్లే నియోజకవర్గ ప్రజల ను జాగృతం చేయడానికి పాద యాత్ర చేపట్టనని మార్కాపురం జిల్లా కోసం అనేక పోరాటాలు చేశాను అని తెలుగుదేశం ప్రభు త్వం వచ్చిన సంవత్సరంలో లోపు మార్కా పురం ప్రత్యేక జిల్లా చేయిస్తానని అన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో 10 వైసీపీ కుటుంబాలు మాజీ శాసనసభ్యులు నారా యణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చేన్నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 7 వ తారీఖున నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు పట్టణానికి వస్తున్న శుభ సందర్భంగా నెల్లూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ ముఖ్య నేతలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఒంగోలు నెల్లూరు పార్లమెంటుల కోఆర్డినేటర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ . ఈ కార్యక్రమం లో సమన్వయ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సూళ్ళూరుపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య అధ్యక్షతన కామూరు గ్రామ పంచాయతీ నందు జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్ల మెంటు సభ్యులు సూళ్లూరుపేట నియోజక వర్గం టీడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మ ణ్యం హాజరయ్యారు. అనంతరం గ్రామం లోని ప్రతి ఇంటికి వెళుతూ జగన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత సామా న్య పేద మధ్యతరగతి కుటుంబాలు ఎదు ర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వారి నుంచి సలహా లు సూచనలు స్వీకరించడం జరిగింది.

## యువతకు ఉపాధి కల్పించడంలో జగన్ విఫలం :

- తెలుగు యువత అధ్యక్షులు గెరిటి చెంచయ్య యాదవ్



వెంకటగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గెరిటి చెంచయ్య యాదవ్ ఒక సమావేశంలో మాట్లాడుతూ గత వారం ముగిసిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ లో ఫేక్ పెట్టుబడులతో మోసం చేసిన ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా అంకెల గారడితో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించిందన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం వాటిని తరిమేసిందని, జాబ్ క్యాలెండర్ ద్వారా 2లక్షల 32 వేల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం హయాంలో 2018 -19 లో గ్రోత్ రేట్ 32.1 % శాతంగా ఉంటే, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సంఖ్య 2021-22 నాటికీ, మైనస్ 10.4% శాతానికి పడి పోయిందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో ఏపీలో విదేశీ పెట్టుబడులు అధికంగా ఉంటే, నేడు ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు కరువయ్యారన్నారు. ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ ధోరణి మారలేదని, ఉద్యోగాల కల్పన ఊసే లేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, రాష్ట్రంలో జగన్ మోసపు రెడ్డి ప్రభుత్వం అంకెల గారడీతో ఎన్నో రోజులు తప్పించుకోలేరు అని రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## వైసిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యం : పాశం సునీల్‌కుమార్



వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజలలోకి తీసుకెళ్లడానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రతి పంచాయతీ/ గ్రామాలలో పర్యటించి ప్రజలకు తెలియపరచాలని మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు కన్నబాబు అధ్యక్షతన పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు క్లస్టర్/యూనిట్ ఇంచార్జ్ లతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తమ ఓటుతో ప్రభుత్వానికి గట్టిగ బుద్ధి చెప్పారని, ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియపరచి 2024 లో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 7వ తేదీన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నెల్లూరు నందు జరిగే జోన్ 4 సమావేశంనకు నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ / యూనిట్ ఇంచార్జ్ లు అందరూ తప్పక పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కనిగిరిలో అమరావతి గ్రౌండ్స్ లో టీడీపీ నగర పంచాయతీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి. నగర పంచాయతీ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ రెడ్డి దౌర్జన్యానికి , కమిషన్లకు భయపడి కంపెనీలన్నీ పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. రాష్ట్రానికి రాజధాని లేకుండా గంజాయి అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్ గా ఆంధ్రప్రదేశ్ మారిపోయింది.
- ధర్మవరం సుబ్బారెడ్డి, డ్రోన్ టిడిపి ఇంచార్జి



## నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశం



కడపజిల్లా, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశంపార్టీ కడపజిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ఒకడుగు ముందుకేసి నియోజక వర్గంలోని నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశం పేరుతో తన స్వగృహంలో ఆదివారం సాయింత్రం ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం నందమూరి తారకరత్న మృతికి సంతాపం తెలిపిన అనంతరం ప్రారంభమైన ఈ సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలననుసరించి, ముందస్తుగా ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ నేతలు ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెడుతున్న తరుణంలో, ముందు వరసలో ముందుగా తానే వున్నానని, అంతే కాకుండా హాజరైన దాదాపు 200 మంది నందమూరి అభిమానులకు మంచి విందు కూడా ఏర్పాటుచేసి, నియోజకవర్గంలో మొదటినుండి నందమూరి అభిమానులు అందరూ టిడిపి జెండాను మోస్తూనే వున్నారు, పార్టీ గెలుపోటములకు సంబంధం లేకుండా కష్టకాలంలో కూడా తోడుగా వున్నారు కావున అటువంటి అభిమానులకు, కార్యకర్తలకు అండగా తాను నిలబడ్డాననీ, ప్రస్తుతం కూడా మీతో పాటు నేనూ పోరాడుతున్నాననీ, రానున్న ఎన్నికల్లో తాను రేసులో వున్నందున మీరందరూ తనకు మద్దతు యివ్వవలసిందిగా ప్రతి ఒక్కరినీ కోరిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నందమూరి అభిమానులు అభిమానులు భారీగా పాల్గొనడం జరిగింది.

## గోపాలన్న పాలన అందించడమే లక్ష్యం

### 'మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికీ మీ బొజ్జల



శ్రీకాళహస్తి నియోజక వర్గంలో గోపాలన్న పాలన అందించడమే తమ లక్ష్యమని దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృ ష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఎన్టీఆర్‌కి నివాళులార్పించి అనంతరం మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికీ మీ బొజ్జల కార్యక్రమం గోడ పత్రికలను ఆమె ఆవిష్కరిం చారు. ఈ సంద ర్భంగా బొజ్జల బృందమ్మ మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించ డానికి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదిం చాలని కోరుతూ తన తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ నెల 5వ తేదీ నుంచి 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి శ్రీకారం చుడు తున్నారని ఆమె చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 9.15గంటలకు తొట్టంబేడు మండలం చిన్నసింగమాల వీరభద్ర స్వామి ఆల యంలో పూజలు చేసి కార్యక్రమం ప్రారంభిస్తారని బొజ్జల బృందమ్మ చెప్పా రు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు తన బిడ్డ సుధీర్ బాబును మంచి మన సుతో ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, క్లస్టర్, యూనిట్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి : కాల్వ శ్రీనివాసులు పిలుపు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం ఉదయం అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని అపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు పదిరోజుల పాటు ఈ పార్లమెంటు పరిధిలో యాత్ర కొనసాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులతో పాటు అన్ని వర్గాల ప్రజలు యువనాయకుడు లోకేష్ బాబు వెంట నడవాలని పిలుపునిచ్చారు. కుప్పంలో ప్రారంభమైన యువగళం 60వరోజున అనంతపురం నగరంలోకి ప్రవేశిస్తోందన్నారు. జగన్ రెడ్డి దుష్టపాలనలో వివిధ వర్గాల వారు పడుతున్న బాధలు వింటూ, భవిష్యత్తుపై వారిలో భరోసాను నింపుతూ లోకేష్ పాదయాత్ర ముందుకు సాగుతోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రవేశించినప్పటి నుంచి యువగళం మహోద్యమంగా మారి వైసీపీ నాయకుల వెన్నులో చలి పట్టిస్తోందన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు ఇందులో భాగస్వాములై లోకేష్ బాబుకు బాసటగా నిలవాలని కాలవ కోరారు.

## నిరుద్యోగ యువతకు శాపంగా మారిన జగన్

నిరుద్యోగ యువతకు జగన్ రెడ్డి శాపంగా మారాడని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ భృతి అందించి నిరుద్యోగులను ఆదుకున్న ఘనత టిడిపికే దక్కిందన్నారు. టిడిపి హయాంలో రూ.17 లక్షల కోట్ల నిధులతో ఉద్యోగ కల్పనకు వివిధ కంపెనీలను చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారన్నారు. జగన్ రెడ్డి ప్రతి ఏటా డీఎస్సీ వదులుతామని ఆశ కల్పించి చివరికి ఒక పోస్ట్ కూడా భర్తీ చేయ కుండా తన మాటను తానే తూట్లు పొడుచుకున్నారని విమర్శలు గుప్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెలుగోడు జమ్మి నగర్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కలుగోట్ల గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



జాతీయ టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టేట్ కాల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మండలంలోని కలుగోట్ల గ్రామం యందు ఇదేం ఖర్మ ఏ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండావిష్కరణ గావించి టిడిపి వ్యవస్థాపకులు కీ శే ఎన్‌టిఆర్, మాజీ మంత్రి కీ శే బి వి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. సభను ఉద్దేశించి ప్రసంగించి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అధికార వైసిపి పార్టీ హయాంలో గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలు అడిగి తెలుసుకుని కుటుంబంలో నిరుద్యోగ సమస్య అడ్డగోలు నిత్యావసర ధరలు, మద్యపానం, త్రాగునీటి సమస్య, అవినీతి, మహిళల భద్రత, కరెంటుసమస్య, రోడ్ల సమస్య, నిలకడలేని పాలన, రాజధాని రాజకీయాలు వంటి ఏ రకమైన సమస్య ఉందొ అడిగి తెలుసుకుని 9261292612 ఫోన్ నెంబర్ కు వారి మొబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పిస్తున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో 38వ రోజు గోపవరం పంచాయతీ ఆచారి కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్తల వీర ప్రతాపరెడ్డి, మాజీ 14 వార్డ్ మార్తల సుబ్బారెడ్డి, జిసి వుల్లయ్య, కృష్ణారెడ్డి, ఉండెల ఓబుల్ రెడ్డి ఎక్స్ వార్డ్ మెంబర్, స్టోర్ వెంకటేష్,దేశి రెడ్డి గురువి రెడ్డి, ద్వారకనాథరెడ్డి , శ్రీనివాసుల రెడ్డి ,ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బిసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్త గిరయ్య ,తమ్మిశెట్టి సురేంద్ర, టిఎన్‌టియూసీ తమ్మిశెట్టి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి నాయకుల సమావేశం : ధర్మవరం

కర్నూలు లో మౌర్యన్ ఇన్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకుల సమావేశంలో పాల్గొన్న డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, జిల్లా పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యేలు . నియోజకవర్గ ఇంచార్జులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

కేసుల మాఫీ కోసం జగన్ కేంద్రం వద్ద సాగిలపడ్డాడు అని జాతీయ మీడియా కోడై కూస్తోంది. రాష్ట్ర ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలే మిన్న అనుకునే ముఖ్యమంత్రి ఉండటం మన ఖర్మ.
– నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## 'టీడీపీ అధికారంలోకి రావడం తథ్యం'



2024లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం బోడిపాటివారిపల్లి మాజీ సర్పంచ్ రవి నాయుడు తెలిపారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ టీడీపీ కరపత్రాలు పంచి పెట్టారు. నిత్యవసరాల అధిక ధరలు మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాయని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అంటూ యువతను మోసం చేశారన్నారు. క్రైమ్‌లో, గంజాయిలో ఏపీని ప్రథమ స్థానంలో నిలబెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు తొలగించాలి.. ఇంటూరి



కందుకూరు నియోజకవర్గంలో ఓటరు జాబితాలో అక్రమాలను అరికట్టాలని టీడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో దొంగ ఓట్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాటిని తొలగించాలని సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ. తక్షణమే ఓటర్ జాబితా పై విచారించి దొంగ ఓట్లు తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.







టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని ఆదివారం నాడు ఆయన నివాసంలో కలుసుకున్న ఇండియాలో ఘనా హై కమిషనర్ క్వాకు ఆసోమెహ్ చేరేమెహ్...

# ఉపాధి లేక వ్యసనాలకు బానిసలవుతున్న యువత

ఉపాధి లేక యువత వ్యసనాలకు బానిసలవుతున్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్‌రాయుడు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే యువతకు 2. 30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలోకి రాగానే ఉద్యోగాలు కల్పించడంలోనూ, పరిశ్రమలను స్థాపించడంలోనూ జగన్ పూర్తిగా విఫలమైన నిరుద్యోగులను నిట్ట నిలువునా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తి తో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారవుతున్నాయన్నారు. ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21. 575 మంది యువత ఆత్మహత్యలకు



పాల్పడ్డట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి తెలిపారని అన్నారు.
టిడిపి ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు స్థాపించి 5. 13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి వైసీపీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో తెలియజేశారని అన్నారు. , కానీ నాలుగేళ్ల వైసిపి పాలనలో యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి తగిన స్థాయిలో బుద్ధి చెప్పాలని యువతను కోరారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

## బొమ్మూరులో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం

రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు పంచాయితీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ నుండి సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.



## క్రైస్తవులను మోసం చేసే ప్రయత్నం : ఈటె స్వామిదాసు

జగన్ దళిత క్రైస్తవుల పై సరికొత్త మోసంకు తెరలేపారని క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆరోపించారు. సోమవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడని జగన్ మధ్యంతర ఎన్నికలని వస్తున్నటువంటి నేపథ్యంలో ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవల్లో జగన్ చేస్తున్న మోసాలను, కుట్రలను, దాడులను పసిగట్టారని గమనించి హడావిడిగా దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేయించడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ఇదే తీర్మానాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో 2008 అప్పుడున్నటువంటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇదే తీర్మానం చేసి పంపించారు ఏమైంది ? అని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి వారి తనయుడు జగన్ క్రైస్తవులని చెప్పుకుంటూ క్రైస్తవులను క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 1996 నుండి ,1998లో జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక దళిత క్రైస్తవులకి ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయాలి అని చెప్పిందన్నారు. ఎస్సీ వర్గాలలో వారి స్థితి గతులు వారి జీవన విధానాన్ని ఆధారంగా చేసుకుని దళిత క్రైస్తవులకి ఎస్సీ రిజర్వేషన్ వర్తింపచేయాలని చెప్పిన మాట వాస్తవము కాదా? అని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందించాలంటూ సిఫార్సు చేస్తూ ఇచ్చిన నివేదిక ఈ ప్రభుత్వానికి తెలియదా?. అయితే ఈ ఏడాది జనవరి 19న కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి పైన పేర్కొనబడినటువంటి రంగనాథ్ మిశ్రా కమిషన్ తిరస్కరించింది. అయితే ఈ అంశంపై తాము జస్టిస్ కేజీ బాలకృష్ణ కమిషన్ నేతృత్వంలో గత ఏడాది ఏర్పాటు చేసిందని వారు రెండు సంవత్సరాలలో నివేదిక ఇస్తామని తెలిపింది. ఇదంతా పక్కనపెట్టి హడావిడిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల పై ప్రేమ ఉన్నట్లుగా నటిస్తూ హడావిడిగా బిల్ పాస్ చేసి చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నిజంగా దళిత క్రైస్తవులపై ఈ జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే చట్టాలను రూపొందించే శాసనసభలో ఆర్టికల్ 25 ద్వారా అమాండ్మెంట్ చేసి ఈ రాష్ట్రంలో వున్న దళిత క్రైస్తవులకు న్యాయం చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో ఒక క్రైస్తవ ద్రోహిగా నిలబడతారని అన్నారు.
ఈ సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు సింగాడి హనుమంతు,క్రిష్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జెన్నే ఒన్నూరుప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాటలకు చేతలకు పొంతనే లేదు

డ్వాక్రా పథకం ద్వారా మహిళలను ఉద్ధరిస్తున్నట్టు, వారికి ఆర్థికంగా స్వాలంబన చేకూరుస్తున్నట్టు సీఎం జగన్ చెబుతున్న మాటలు పట్టి బూటకమని గణాంకాలు తెలుపుతున్నాయి. గ్రాగ్రా మహిళల రుణాలు రద్దు చేస్తున్న విషయంలో జగన్ చెబుతున్న లెక్కలు కూడా శుద్ధ అబద్ధమని తేలింది. 'రాష్ట్రంలో కోటి 14లక్షలమంది డ్వాక్రామహిళలుంటే, జగన్ కేవలం 79లక్షలమందికి మాత్ర మే అరకొర రుణమాఫీ చేశాడు. మిగతా 35లక్షలమంది డ్వాక్రామహిళలకు రుణమాఫీ సొమ్ము ఎగ్గొట్టడం జగన్ వారికి వేసిన టోకరా గానే భావించాలి. 2019 మార్చినాటికి డ్వాక్రామహిళలకు ఉన్న రుణం మొత్తాన్ని మాఫీచేస్తానని ప్రచార సమయంలో జగన్ డ్వాక్రా మహిళలకు హామీ ఇచ్చారు. అన్ని హామీలు మాదిరిగానే ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని అమలు చెప్పడమే మర్చిపోయారు. రూ.3లక్షలు రుణంతీసుకున్న గ్రూప్, మార్చి 2019నాటికి 2.90లక్షలు చెల్లి స్తే, జగన్ ప్రభుత్వం మిగిలిన రూ.10వేలనే మాఫీచేసినట్టు. ఇలా లెక్కలు వేస్తే పదిమంది సభ్యులకు జగన్ చేసిన రుణమాఫీతో ఒక్కొక్కరికీ మిగిలింది కేవలం రూ.1000 మాత్రమే. ఆ వెయ్యిని కూడా జగన్ 4 వాయిదాలుగా ఇచ్చాడు. చంద్రబాబు హాయాంలో ఇలాంటి వ్యత్యాసాలులేకుండా ప్రతి డ్వాక్రా మహిళకు రూ.20వేల ఆర్థికసాయం అందేది. డ్వాక్రారుణాల్ని 4విడతల్లో మాఫీచేస్తానని మేనిఫెస్టోలో చెప్పిన జగన్, 2022 అక్టోబర్లో ఇవ్వాల్సిన మూడోవిడత సొమ్మును ఎగవేయడానికి కారణాలు ఏమిటో డ్వా క్రా మహిళలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఎన్.పీ.ఏపై జగన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అ వాస్తవమైనది. 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి ఎన్.పీ.ఏ ఉన్నది కేవలం 1.31శాతమేనని ఎస్.ఎల్.బీ.సీ నివేదికే చెప్పిన విషయం గమనార్హం. దాన్ని18.36శాతం ఉన్నట్టు ప్రచారం పూర్తిగా అసత్యం. 2014లో చంద్రబాబు అధికారంలో కి వచ్చేనాటికి ఎన్.పీ.ఏ16.68గా ఉంటే, ఆయన మెరుగైనపనితీరుతో దాన్ని 1.31శాతానికి చేర్చి డ్వాక్రాసంఘాలకు ఆర్థికపరిపుష్టి చేకూర్చారు. డ్వాక్రా సీ.ఆర్.పీ.ఏలు డ్వాక్రామహిళల తో కలిసి పనిచేస్తుంటారు. డ్వాక్రాసీ.ఆర్.పీ.ఏలు, సీ.ఏలకు ఉద్యోగభద్రత కల్పించిన ఘనత చంద్రబాబుది. అయితే, జగన్ హయాంలో ఏకంగా వారిని తొలగించడానికి కుట్రలుచేశారు. 20 సంఘాలకు ఒక సీ.ఏ. ఒక సీ.ఆర్.పీ ఉంటే, దాన్ని 30, 40 సంఘాలకు ఉండేలా జగన్ ని బంధనలు మార్చాడు. డ్వాక్రాసంఘాల్ని జగన్ సచివాలయ వ్యవస్థలోకి తీసుకెళ్లాలనిచూడ టం.. ముమ్మాటికీ వాటిని నిర్వీర్యంచేయడానికి ఉద్దేశించినట్టిదే. చంద్రబాబు మహిళల ఆర్థికస్వావలంబన కోసం తీసుకొచ్చిన డ్వాక్రాసంఘాలంటే సీఎం జగన్ కు ఏవగింపు. అందుకే అధికారంలో కి రావడానికి డ్వాక్రామహిళల్ని వాడుకున్నాడు. ముఖ్యమంత్రి అయ్యాక వారినే తన సభలు, వైసీపీసభలు, సమావేశాలకు జనాల్ని తరలించే యంత్రాలుగా మార్చిన మాట మాత్రం నిజం. డ్వాక్రామహిళలే కాదు, తెలుగుమహిళలు, బాలికలు, యువతుల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికస్వావలంబన కోసం చంద్రబాబు కృషిచేశారు. పాఠశాలలకు వెళ్లేబాలికలకు ఉచితంగా సైకిళ్లు అం దించారు. మహిళలకు దీపంపథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. మహిళల మానప్రాణాల్ని కాపాడలేని జగన్, వారిని ఉద్ధరిస్తున్నట్టు కట్టుకథలు చెప్పటం ఆశ్చర్యం కలిగిస్తోంది. డ్వాక్రామహిళల్ని ఆర్థికంగా దెబ్బతీయడమే జగన్ లక్ష్యమని చెప్పక తప్పదు. మద్యపాననిషేధం చేస్తానన్నవ్యక్తి, రాబోయే15ఏళ్లపాటు మద్యంఅమ్మకాలపై వచ్చే ఆదా యాన్ని తాకట్టుపెట్టి రూ.25వేలకోట్లఅప్పులుతీసుకొచ్చాడు. జగన్ ఆడపడుచులకు తీరని ద్రోహం చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల విక్ర యాలు మహిళలరక్షణను ప్రశ్నార్థకంగా మార్చాయి. అమ్మఒడి పేరుతో రూ.13వేలు ఇస్తూ, నాన్న బుడ్డి కింద రూ. 45వేలు లాక్కుంటున్న జగన్ కు మహిళల సంక్షేమం గురించి మాట్లా డే అర్హతలేదనే చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి రెండుబటన్లు నొక్కుతాడని, ఒకటి నొక్కితే 10రూపాయలు పోతాయని, రెండోబినొక్కితే 100రూపాయలు వస్తాయని నారాలోకేశ్ చెప్పిన మాటలు నిజంగా అక్షరసత్యాలు.

# మూడు వారాల తర్వాత స్టాక్ మార్కెట్లు లాభాల బాట



చెరుకూరి కుటుంబరావు

అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లలో ఆశావహ అంచనాలు బ్యాంకింగ్ రం గంపై ఉన్న ఆందోళనలు తొలగిపోవడం, విదేశీ మధుపరులు తిరిగి పెట్టుబడులు పెట్టడం, జిఎస్టి వసూలు జోరుగా ఉండడం, ఆర్బీఐ తన వడ్డీరేట్లు ఒక మాదిరిగా పెంచనున్నదన్న అంచనాల మధ్య గత మూడు వారాలుగా నష్టాలలో పయనిస్తున్న స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. వారాంతంలో రెండు శాతం పెట్టుబడులు పెరగడంతో ఆహ్లాదకర వాతావరణ కనిపించింది. సెన్సెక్స్ 14, 64.42 పాయింట్లు లేదా రెండు శాతం పెరిగి 58, 991. 52 పాయింట్లు వద్ద ముగిసింది. కాగా నిఫ్టీ 144.7.5. పాయింట్లు లేదా 2.4% పెరిగి 17, 350.80 వద్ద ముగిసింది. పెక్టార్లవారి గా చూసుకుంటే నిఫ్టీ ప్రభుత్వ రంగ బ్యాంకుల సూచీలు నాలుగు శాతం పెరిగాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సూచీలు 2.7 శాతం, లోహరంగ సూచీలు 2.3%, ఫార్మా సూచీలు 2.2 శాతం లాభాలు పొందాయి%ఎ% ఈ గణాంకాలు పరిశీలిస్తే మార్చిలో బిఎస్ఈ 1.4% మాత్రమే పతనమైనట్టు లెక్క అయితే 200 కంపెనీల షేర్లు 41 శాతం పతనం చెందాయి. రక్షణ మంత్రిత్వ శాఖ స్వదేశీ తయారుదారులకు రూ. 44, 240 కోట్ల రూపాయల ఆర్డర్లు ఇవ్వడంతో రక్షణ శాఖ షేర్లు గణనీయంగా పెరిగాయి. దీని వల్ల స్వదేశీ తయారీదారులకు ఊతం లభించిందని చెప్పాలి. గత వారంలో విదేశీ మదుపరుల పెట్టుబడులు బాగా పెరిగాయి. విదేశీ మదుపరులు రూ. 22, 43.74 కోట్లు విలువైన షేర్లు కొనుగోలు చేయగా స్వదేశీ మదుపరులు రూ.49, 55.78 కోట్లు విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఒక్క మార్చి నెలలోనే విదేశీ మదుపరులు రూ. 1997.7 0 కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులను మార్కెట్లలో పెడితే, స్వదేశీ మదుపరులు రూం 30,548 .77 పెట్టుబడులుగా తరలించారు. రెండు వారాలు పాటు 16, 800జ 17200 17 400 వద్ద ఊ గిసలాడి 17, 600 పాయింట్ల వద్దకు చేరుకొని ఊపిరి పీల్చుకున్నాయి. ప్రస్తుతం మార్కెట్లలో ప్రస్తుతం మార్కెట్లలో ఉన్న సానుకూల వాతావరణం చూస్తే పెట్టుబడిదారులు ఇతర అంశాల వైపు దృష్టి సారించి వలసిన అవసరం లేదు. సమీప కాలంలో అమెరికా, స్వదేశీ ద్రవ్యోల్బణం, క్రూడ్ ఆయిల్ ధరలపై జరగనున్న చమురు ఎగుమతి దేశాల కమిటీ సమావేశం, ఆర్బిఐ విధానపరమైన సమావేశం, ఇతర అంతర్జాతీయ పరిస్థితులి ఇందుకు దోహదపడవచ్చు, చైనా మార్కెట్లలో కూడా సానుకూల అంశాలు బోలెడుగా గోచరిస్తున్నాయి. కోవిడ్ మహమ్మారి ఆంక్షల తొలగింపు, కోవిడ్ కేసుల సంఖ్య బాగా తగ్గడంతో చైనా మార్కెట్లో సుస్థిరంగా ఉన్నాయి. భారతీయ మార్కెట్లలో ఈ వారం వ్యాపారం జరిగే రోజులు చాలా తక్కువగా ఉన్నాయి. మహావీర జయంతి, గుడ్ ఫ్రైడే సెలవు దినాలు కావడంతో వ్యాపారం జరిగే రోజులు మంగళ, శుక్రవారం మాత్రమే మిగిలి ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ చాలా కాలం తర్వాత లాభాల్లో పయనిస్తున్న షేర్ మార్కెట్లో మదుపరులకు మరింత ఉత్సాహం కలిగిస్తాయని భావించాలి.

# వేధింపులే లక్ష్యంగా జగన్ పాలన: వర్ల రామయ్య



రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా కుంటుపడిందిన, ప్రతిపక్షాలపై కక్షతీర్చుకునే పనిలో పాలనా యంత్రాంగం ముమ్మరంగా నిమగ్నమైందని, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి యంత్రాంగానికి పట్టడంలేదని, పొలిటికల్ వెండెట్టాతోనే జగన్ పాలన ఆసాంతం సాగుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు . "ప్రభుత్వ యంత్రాంగం కక్షసాధింపులు, వేధింపులు ప్రతిపక్షాలకే పరిమితంకాలేదు. వివిధ వృత్తులు చేసుకుంటూ బతికే సామాన్యులు, ప్రముఖుల్ని కూడా వదలడంలేదు. వారిపై కూ డా అవసరదాడులు చేస్తూ, ఆయావర్గాల వారిని భయాందోళనకు గురిచేస్తున్నారు. రాచరి క, పాలెగాళ్ల వ్యవస్థను తలపించేలా ప్రభుత్వపాలన సాగుతోంది. రాష్ట్రంలో సాగుతున్నది అ రాచకపాలన కాదని, అంతా ధర్మబద్ధంగానే ఉందని పాలకులు చెప్పగలరా? జగన్ ప్రభుత్వా నికి సభ్యత, సంస్కారాలు ఉన్నాయా? కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవిం చిన వ్యక్తినిగురించి, జగన్ మీడియా ఇష్టానుసారం మాట్లాడుతోంది. తెలుగుజాతి గొప్పగా చెప్పుకునే వ్యక్తిని కుసంస్కారంతో, దొంగకేసులు, తప్పుడుకేసులతో వేధిస్తూ, ఆయనపై దుష్ప్రచారం చేస్తారా? ఈ ప్రభుత్వం ఇలాంటిచర్యలతో గిట్టనివారిపై కక్షసాధింపులకు పాల్పడటం సరైందేనా? జరుగుతున్న దానిపై తెలంగాణ హైకోర్ట్ ఏపీ అధికారుల్ని ప్రశ్నించినా వారు ఏమాత్రం సిగ్గుపడలేదు. 9దశాబ్దాలుగా ఆడిటింగ్ చేస్తూ, పేరుప్రఖ్యాతులు పొందిన బ్రహ్మయ్య అండ్ కో ఆడిటింగ్ కంపెనీ డైరెక్టర్ శ్రావణ్ ను ఎందుకు అరెస్ట్ చేశారు. ఈవిధంగా వ్యక్తిగత కక్షసాధింపులకోసమే జగన్ ముఖ్యమంత్రి అయ్యారా? అవినీతికేసుల్లో ఇరుక్కొని 16నెలలు జైల్లో ఉండివచ్చినవ్యక్తిని ప్రజలు గెలిపిస్తే, చట్టవిరుద్ధంగా ఇష్టానుసారం ప్రవర్తిస్తారా? రాజేశ్వర్ రెడ్డి, రఘురామిరెడ్డి పరిధిదాటి వ్యవహరిస్తే కచ్చితంగా పశ్చాత్తాప్పడతారు. అధికారుల్ని జైలుకుతీసుకెళ్లే అలవాటున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని గుర్తుంచుకోండి. ఏపీ.ఎస్.డీ.ఆర్.ఐ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్) డైరెక్టర్ గా నియ మించిన చిలకల రాజేశ్వర్ రెడ్డి ఎవరు? అతను ఏపీకి చెందినవాడు కాదు. అతనికి ఉన్న అర్హత రెడ్డి కులమా? జగన్మోహన్ రెడ్డిని మెప్పించడం కోసం అతను తప్పుడు అడుగులు, తప్పటడుగులు వేస్తున్నాడు. అతనికి తోడు డీఐజీ కొల్లి రఘురామిరెడ్డి. జగన్మోహన్ రెడ్డికి ఎవరంటే ఇష్టముండదో వారిని తొక్కేయడమే రఘురామిరెడ్డి పని. రాజేశ్వర్ రెడ్డి.. రఘురా మిరెడ్డి ఇద్దరూ పరిధిదాటి, బరితెగించి వెళ్లడం మంచిదికాదని వారికి సూచిస్తున్నా, పరిధి దాటి వ్యవహరిస్తే వారే ఇబ్బందుల్లోపడతారు. వారిచరిత్రను కూడా తాముసేకరిస్తున్నాం. సీఐడీతో, సెంట్రల్ ఇంటిలిజెన్స్ తో టచ్ లో ఉండి వారిపుట్టుపూర్వోత్తరాలు సేకరిస్తున్నాం. అధికారుల్నిజైలుకు తీసుకెళ్లే అలవాటున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలుసుకోండి. ఐఏఎ స్ శ్రీలక్ష్మి జైలుకెళ్లడానికి జగన్ కారణం కాదా? రాజధాని అమరావతిపై సీఐడీ 4కేసులు దర్యా ప్తుచేస్తుంటే, విచారణలో చంద్రబాబు పేరుచెప్పమని పదేపదే రఘురామిరెడ్డి, అధికారుల్ని, కిందిస్థాయి సిబ్బందిని ఎందుకు బెదిరిస్తున్నారు? జగన్మోహన్ రెడ్డే శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంటారని అనుకుంటున్నారా? చట్టపరిధిలో వ్యవహరించ కుండా అత్యుత్సాహంతో పరిధిదాటి వ్యవహరిస్తున్న రఘురామిరెడ్డి, ఏ అధికారుల్ని ప్రలోభపెట్టి, బెదిరిస్తున్నారో ఆ వివరాలన్నీ తమ వద్దఉన్నాయి. లోకేశ్ పేరుచెప్పమని బెదిరిస్తారా? తాము సమయంచూసుకొని అన్ని వివరాలు బయటపెడతాం. రఘురామి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డిలకు వ్యతిరేకంగా తాము న్యాయ స్థానాల్ని ఆశ్రయించే పరిస్థితి తెచ్చుకోవద్దని ఇద్దరికీ హితవు పలుకుతున్నాం. జగన్మోహన్ రెడ్డి భారతదేశంలోనే అత్యంతధనవంతుడైన ముఖ్యమంత్రి ఎలాఅయ్యారో రఘురామిరెడ్డి దర్యాప్తుచేసి, అసలువాస్తవాలు ప్రజలకు చెప్పగలరా? అసలు అవినీతిపరుడి నోటిమాటే చట్టంగా ముందుకెళ్తున్నవారు, ఏమీలేని వాటిలో పదేపదే చంద్రబాబు, లోకేశ్ లపేర్లు చెప్పించడం కోసం హద్దులుదాటి ప్రవర్తిస్తు న్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రజావాణి



వైసిపి పుట్టుకే మోసం. దురుద్దేశంతోనే ఆ పార్టీ ప్రారంభమైంది. పార్టీ పేరు మాత్రం వైఎస్ రాజశేఖరరెడ్డిది. ఆచరణ మాత్రం రాజారెడ్డిది. మోసం చేసి ధనదాహంతో పాలన చేస్తున్నారు. రాష్ట్రం గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. - కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి నేత

# జగన్‌ను మట్టి కరిపించేది టిడిపినే : బోండా ఉమా



ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను, వైసీపీని టీడీపీ మట్టికరిపిస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇప్పటికిప్పుడు 175 నియోజకవర్గాల్లో తనపార్టీ అభ్యర్థుల్ని ప్రకటించే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉన్నాయా? అని ప్రశ్నించారు.

4 ఏళ్ల జగన్ అవినీతి, అసమర్థపాలన వల్ల వైసీపీ వచ్చేఎన్నికల్లో బరిలో నిలపడానికి అభ్యర్థుల్ని వెతుక్కునేదుస్థితికి వచ్చిందన్నారు. పోటీచేయమని ఎమ్మెల్యేలను కాళ్లావేళ్లాపడి బతిమాలుకునేపనిలో సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...

"ఇటీవల తానుచేయించిన ఐప్యాక్ సర్వేలో ఇప్పుడున్నఎమ్మెల్యేల్లో 40మందికి టిక్కెట్లు ఇవ్వడంలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పాడు. 151 మందిలో 40మందిపోతే, మిగిలిన 110మం దిలో పేర్నినాని, ధర్మానప్రసాదరావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటివారు తాము ఎన్నికల బరిలో నిలవడంలేదని ఇప్పటికేచెప్పేశారు. సొల్లుపురాణాలు చెప్పే పేర్నినానికి ఈసారి డిపాజిట్లు కూడా రావని తాను గతంలోనే చెప్పడం జరిగింది. అతనిబాటలోనే ఇప్పుడున్న సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో దాదాపు 50మంది ఎన్నికల్లో పోటీపై అనాసక్తి చూపుతున్నారు. 110మందిలో 50మందిపోతే, ఆఖరికి అధికారపార్టీకి మిగిలింది 60మంది. వచ్చేఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలో నిలిచే 175మంది అభ్యర్థులపేర్లు తక్షణమే ప్రకటించే దమ్ము, ధైర్యం జగన్‌కు గానీ, పేర్నినానికి ఉన్నాయా? ఓటమిభయంతో ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్న పనికిమాలిన వ్యక్తి పేర్నినాని. అలాంటివ్యక్తి టీడీపీ అభ్యర్థులు, ఆపార్టీపొత్తుల గురించి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. ఇటీవలే టీడీపీ ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి పులివెందులలో, కడపజిల్లాలో కూడా జగన్ పార్టీని మట్టికరిపించాడు. ఆ విషయం పేర్నినాని మర్చిపోయినా, ప్రజలు మర్చిపోలేదు. టీడీపీని ఉద్దేశించి పేర్నినాని అరుస్తున్న అరుపులు గ్రామసింహాన్ని తలపిస్తున్నాయి.

# డ్వాక్రా-అంగన్వాడీ సాధికార సదస్సు



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర వ్యాప్త సమావేశం జరిగింది. తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డ్వాక్రా మహిళలకు చంద్రబాబు అందించిన ఆర్థిక చేయూత, జగన్ రెడ్డి డ్వాక్రాను నిర్వీర్యం చేస్తున్న తీరు, ఆసరా పేరుతో చేస్తున్న మోసం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆసరా కాదు డ్వాక్రాకు టోకరా-డ్వాక్రా అభివృద్ధి చంద్రన్నతోనే పేరుతో బ్రోచర్ విడుదల చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, హెచ్ ఆర్ డీ చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగు మహిళ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏపీలో జగన్ అరాచక పాలన అంతం తప్పదన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు సంక్షేమానికి పెద్దపీట వేయగా జగన్ రెడ్డి సంక్షేమం మాటున ప్రజాధనం లూటీ చేస్తున్నాడని అన్నారు. జగన్ రెడ్డిది మోసకారి సంక్షేమమని, జగన్ రెడ్డి లూటీపై క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యం చేయాలని డ్వాక్రా మహిళలకు అశోక్ బాబు, గురజాల మాల్యాద్రి, రామాంజనేయులు సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా టోల్ చార్జీలు భరించాలి: వీరాంజనేయస్వామి



రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా టోల్ చార్జీలు భరించాలని టిడిపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి అన్నారు.

కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ 5 శాతం పెంచనున్న టోల్ చార్జీలతో వాహనదారులపై తీవ్ర భారం పడుతుందన్నారు. ఇప్పటికే వైసీపీ పాలనలో పెరిగిన, డీజిల్, పెట్రోల్ ధరలతో వాహనదారులు, ముఖ్యంగా లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ టోల్ చార్జీల పెంపుతో మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా వారిపై మరింత అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువులు, గ్యాస్ , పెట్రోల్, డీజిల్, కరెంట్ చార్జీలు భారీ పెరిగిపోయి సామాన్యులు బ్రతికలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పుడు టోల్ చార్జీలు పెంపుతో మళ్లీ నిత్యవసర ధరలు భారీగా పెరిగే అవకాశముందని, దీంతో సామాన్య ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. కాబట్టి లారీ యజమానులు, వాహనదారులపై భారం పడకుండా కేంద్రం పెంచనున్న టోల్ చార్జీలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

# ఆర్యవైశ్యులపై కక్షగట్టిన వైసీపీ ప్రభుత్వం: డూండి రాకేశ్



వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని అనేక ఇబ్బందులు పెడుతోందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేశ్ అన్నారు. వ్యాపారస్థుల్ని మొదలుకొని ఉన్నతస్థాయి నాయకుడి వరకు ఆర్యవైశ్యులపై కక్ష సాధిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యుల్ని పూర్తిగా అణగదొక్కుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ పదవుల్ని ఆర్యవైశ్యులకు ఇచ్చిందని గుర్తు చేశారు. చంద్రబాబు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించారని, ఆర్యవైశ్యుకు పార్టీపరంగాను, ప్రభుత్వ పరంగాను ఉన్నత పదవులు కల్పించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్యవైశ్యులకు ఏం చేసిందో చెప్పగలదా? అందుకు వైసీపీ నాయకులు సిద్ధమా? అని సూటిగా ప్రశ్నించారు. ఆర్యవైశ్యులపై వేధింపులు తప్ప చేసిందేమీ లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 37 చోట్ల ఆర్యవైశ్యులపై దాడులు జరిగిన విషయం వాస్తవమా? కాదా? సాక్ష్యాధారాలతో నిరూపించగలమన్నారు. ఆరుగురు ఆర్యవైశ్యుల్ని పొట్టన పెట్టుకున్న ఈ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? శ్రీకాకుళం నియోజకవర్గంలో ఒక ఆర్యవైశ్యుడిని నరికి చంపిన మాట వాస్తవం కాదా? ఎర్రగొండపాలెంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఓ ఆర్యవైశ్యుడిని కత్తితో పొడిచి చంపిన మాట వాస్తవం కాదా? టంగటూరు నియోజకవర్గంలో ఇద్దరు ఆర్యవైశ్య మహిళల్ని దారిదోపిడి దొంగల పేరుతో ఇంట్లో దూరి కత్తిపోట్లకు గురిచేసింది నిజంకాదా?అని ప్రశ్నించారు. జగయ్యపేటలో ఓ యువకుడిపై వైసీపీ నాయకులు దాడి చేశారు. పెనుగంచిప్రోలులో రియల్ ఎస్టేట్ గొడవతో ఆర్యవైశ్య నాయకుడిని నడి రోడ్డుపై అరగంటపాటు ట్రాఫిక్ ఆపి కొట్టారు. విజయవాడ వన్ టౌన్‌లో, నందిగామ టౌన్ లో, మాచర్లలో వైశ్యులపై దాడి జరిగింది. ఒంగోలు సుబ్బారావును లైవ్ కాల్ చేస్తూ కొట్టి పైశాచికానందం పొందారు. నెల్లూరు, అద్దంకి, పర్చూరు, తెనాలిలో 5 మందిపై దాడులు జరిగాయి. దాల్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పై, క్యాట్రింగ్ చేసే వ్యక్తిపై దాడి జరిగింది. ఆర్యవైశ్యుల ఆస్తుల్ని నిర్దాక్షిణ్యంగా లాక్కుంటున్నారు.

విజయవాడలో వెల్లంపల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని ప్రారంభిస్తే ప్రస్తుత మంత్రి శ్రీనివాస్ ఆ భవనాన్ని కూలగొట్టించారన్నారు. 37 మంది ఆర్యవైశ్యులపై దాడులు జరిగితే వైసీపీలోని ఆర్యవైశ్య నాయకులు ఏం చేస్తున్నారని వారిని ప్రశ్నించారు. అనేకమంది ఆర్యవైశ్యుల్ని రాజకీయంగా అణగదొక్కారు. గిద్దలూరు ఎమ్మెల్యే ఆర్యవైశ్య కులానికి చెందిన అన్నా రాంబాబు తిరుపతిలో ప్రొటోకాల్ ఇప్పించడానికి ముఖ్యమంత్రికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమన్నారు. వైసీపీ ఎమ్మెల్యేకే దిక్కులేదన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక ఆర్యవైశ్యుడిపై దాడి, దుర్ఘటన జరుగుతూనేఉందన్నారు. వినటానికే భయమేస్తోంది. పోరాటాలు చేసి, దెబ్బలు తిని మేం నలిగిపోతున్నామే తప్ప మీలో చలనం లేదు. ఇక చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఆర్యవైశ్య సంఘాలన్నింటిని ఏకం చేసి ముందుకు తీసుకెళ్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో ఏకమై ఆర్యవైశ్యులపై జరుగుతున్న అన్యాయాలు, దురాగతాలను ఎండగడతామన్నారు. ఆర్యవైశ్యులపై జరుగుతున్న దాడుల గురించి వైసీపీకి చెందిన ఎవరు చర్చకు వచ్చినా సిద్ధంగా వున్నామన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తున్న చంద్రబాబునాయుడుకు అందరూ మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఆర్యవైశ్యులు భయం వదిలి బయటికి రావాలి. ప్రతి వ్యాపారస్థుడికి ఏ ఇబ్బంది కలగకుండా టీడీపీ అండగా ఉంటుందన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

రైల్వే ప్రయాణ ఛార్జీల్లో వయోవృద్ధులకు కల్పించే రాయితీ పునరుద్ధరించాలి. రూ.45 లక్షలుగా ఉన్న కేంద్ర బడ్జెట్‌లో టికెట్‌పై రాయితీ కోసం రూ.1600 కోట్లు మాత్రమే ఖర్చువుతుంది.

- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం



# అవినీతి రహిత దేశమే సీబిఐ విధి

## వజ్రోత్సవాల్లో ప్రధాని మోదీ




ప్రజాస్వామ్యం, న్యాయానికి అవినీతి అతిపెద్ద అడ్డంకిగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వజ్రోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అవినీతి నుంచి భారత్‌కు విముక్తి కల్పించడమే సీబీఐ కీలక బాధ్యత అని ప్రధాని మోదీ అన్నారు. వృత్తిపరమైన, సమర్థవంతమైన సంస్థలు లేకుండా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యం కాదని, అందువల్ల సీబీఐకి భారీ బాధ్యత ఉందని ప్రధాని అన్నారు. నల్లధనం, బినామీ ఆస్తులపై ప్రభుత్వం మిషన్ విధానంలో చర్యలు ప్రారంభించిందని చెప్పారు. అవినీతిపరులతో పాటు, అవినీతి కారణాలపై కూడా పోరాడుతున్నామని మోదీ అన్నారు. నేటికీ ఏదైనా ఒక కేసు అపరిష్కృతంగా ఉన్నందున, దానిని సీబీఐకి అప్పగించాలని డిమాండ్లు ఉన్నాయని ఆయన అన్నారు. సీబీఐని తన పని, సాంకేతికత ద్వారా ప్రజలకు విశ్వాసం కల్పించిందని ప్రధాని నొక్కి చెప్పారు. దేశంలోని సామాన్య ప్రజలకు ఈ సంస్థ బలాన్ని, ఆశలను నింపిందని కొనియాడారు. సమాజంలో న్యాయం కోసం ఏజెన్సీ బ్రాండ్‌గా అవతరించిందన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) 60వ వార్షికోత్సవాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. జరిగిన ఇన్వెస్టిచర్ వేడుకలో సీబీఐకి చెందిన విశిష్ట సేవలకు గాను రాష్ట్రపతి పోలీసు పతకం, ఉత్తమ దర్యాప్తు అధికారులకు బంగారు పతకం అందుకున్న వారికి ఆయన పతకాలు ప్రదానం చేశారు. కాంగ్రెస్‌పై ఘాటైన దాడి చేస్తూ, గత ప్రభుత్వాలు స్కామ్‌లకు ప్రసిద్ధి చెందాయని, తాము (ప్రస్తుత ప్రభుత్వం) నల్లధనంపై పట్టు సాధించామని అన్నారు. '10 సంవత్సరాల క్రితం, మరింత ఎక్కువ అవినీతి చేయడానికి పోటీ జరిగింది. ఆ సమయంలో పెద్ద స్కామ్‌లు జరిగాయి, కానీ నిందితులు భయపడలేదు. ఎందుకంటే వ్యవస్థ వారికి అండగా నిలిచింది. 2014 తర్వాత, అవినీతి, నల్లధనానికి వ్యతిరేకంగా మిషన్ మోడ్‌లో పనిచేశాము " అని ప్రధాని మోదీ అన్నారు.

## నిర్మలా సీతారామన్‌కు వంటగ్యాస్ సెగ!

కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్‌కు సోమవారం వంట గ్యాస్ సెగ తగిలింది. 2024 ఎన్నికల ప్రచారం కోసం "వాల్ టు వాల్" ప్రచారాన్ని ప్రారంభించడానికి నిర్మలా సీతారామన్ తమిళనాడులోని కాంచీ పురం జిల్లా పజైయసీవరం గ్రామాన్ని సందర్శించినపుడు గృహిణుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. వంట గ్యాస్ ధరను తగ్గించాలని గృహిణులు డిమాండ్ చేశారు. స్థానికులతో ముఖాముఖిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రయోజనాలు వారికి అందాయా అని ప్రశ్నించారు. ఆ సమయంలోనే గృహిణుల బృందం కేంద్రమంత్రిని చుట్టుముట్టి వంట గ్యాస్ ధర తగ్గించా లని అభ్యర్థించింది. గృహిణుల ప్రశ్నల కు సమాధానమిస్తూ, వంటగ్యాస్ ధర ను అంతర్జాతీయ మార్కెట్ నిర్ణయి స్తుందని ఆర్థిక మంత్రి తెలిపారు.

## మృతిలో బీఎస్ఎఫ్ యూనిఫాం కలకలం

కూచ్ బెహార్‌లోని సితాల్‌కుచిలో భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దులో కాపలాగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బంది గ్రామస్థుడిని కొట్టారని ఆరోపణ లొచ్చాయి. అతన్ని బీఎస్ఎఫ్ యూని ఫాంలో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆదివారం మరణించినట్లు ప్రకటిం చారు. సరిహద్దుకు సమీపంలోని బరామరిచా గ్రామానికి చెందిన జలాల్ (45) శనివారం సాయంత్రం అదృశ్యమైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అతని కుటుంబం మిస్సింగ్ డైరీని దాఖలు చేసింది. ఆదివారం ఉదయం, సితాల్‌కుచిలో మోహరిం చిన బీఎస్ఎఫ్ 75వ బెటాలియన్ బృందం జలాల్‌ను మాతభంగాలోని సబ్‌డివిజనల్ ఆసుపత్రికి తీసుకురాగా అక్కడ వైద్యాధికారి అతను చనిపోయి నట్లు ప్రకటించారు. జలాల్ కుటుంబ సభ్యులు బీఎస్ఎఫ్ ఫౌల్ ప్లే ఆరోపించింది.

## ఉభయ సభలు మధ్యాహ్నం వరకు వాయిదా

పార్లమెంట్ ఉభయ సభలు ఎటువంటి కార్యకలాపాలు లేకుండానే సోమవారం మధ్యాహ్నం వరకు వాయిదాపడ్డాయి. కాగా, లోక్‌సభ మాత్రం ఇటీవల మరణించిన సిట్టింగ్ ఎంపీ గిరీష్ బాపట్, మాజీ ఎంపీ ఇన్నోసెంట్‌లకు నివాళులర్పించిన అనంతరంమధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. పూణే నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీగా ఉన్న బాపట్ మార్చి 29న మరణించగా, త్రిసూర్‌లోని చలకుడి నియోజకవర్గం నుంచి మాజీ స్వతంత్ర ఎంపీ ఇన్నోసెంట్ మార్చి 26న కన్నుమూశారు. మరణిం చిన సిట్టింగ్ సభ్యునికి గౌరవసూచకంగా లోక్‌సభ ఇప్పుడు కొన్ని గంటలపాటు వాయిదా పడింది. గతంలో మరణించిన సిట్టింగ్ సభ్యునికి నివాళులర్పించిన తర్వాత సభను రోజంతా వాయిదా వేసేవారు. రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం సృష్టించడంతో సోమవారం మధ్యాహ్న భోజనానికి ముందు జరిగిన సెషన్‌లో రాజ్యసభ కార్యకలాపాలు వాయిదా పడ్డాయి. కాంగ్రెస్ ఎంపీలు నల్లటి దుస్తులు ధరించగా, టీఎంసీ సభ్యులు నల్లటి ముఖానికి మాస్కులు ధరించారు. రోజు కార్యకలాపాలు ప్రారంభమైనప్పుడు జాబితా చేయబడిన అధికారిక పత్రాలను సభ టేబుల్‌పై ఉంచాలని చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పిలుపునివ్వడంతో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేయడం ప్రారంభించారు. కాగితాలు సమర్పించిన తరువాత ధంఖర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. లోక్‌సభకు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అనర్హత వేటును వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష ఎంపీలు నలుపు రంగు దుస్తులు ధరించారు. ప్రధాని నరేంద్ర మోదీని టార్గెట్ చేస్తూ 'మోదీ-అదానీ భాయ్-భాయ్' అంటూ నినాదాలు చేశారు.

## అనుమానించబడిన ప్యాకేజి స్వాధీనం

జమ్మూ కశ్మీర్‌లోని సాంబా జిల్లాలో అంతర్జాతీయ సరిహద్దు మీదుగా డ్రోన్ ద్వారా గాలిలోకి జారవిడిచినట్లు అనుమానిస్తున్న ప్యాకేజీని పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ సిబ్బంది సోమవారం జమ్మూ కశ్మీర్‌లోని సాంబా జిల్లాలో అంతర్జా తీయ సరిహద్దులో డోన్ ద్వారా ఎయిర్ డ్రాప్ చేసినట్లు అనుమానించబడిన ప్యాకేజీని స్వాధీనం చేసుకున్నారు. సాంబా జిల్లాలోని విజయ్‌పూర్‌లోని రఖ్ బరుతియా గ్రామంలో డ్రోన్ నుంచి ఈ ప్యాకెట్ పడినట్లు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఒక ప్యాకెట్ నుంచి మూడు పిస్టల్స్, ఆరు మ్యాగజైన్లు, 48 బుల్లెట్లు, నాలుగు హ్యాండ్ గ్రెనేడ్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్ అరెస్టు

చెన్నైకి సమీపంలోని తిరువాన్మియూర్ వద్ద కళాక్షేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుక్మిణీదేవి కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి పద్మన్‌ను నగర పోలీసులు అరెస్ట్ చేశారు.సంస్థలోని మాజీ విద్యార్థిని లైంగిక వేధింపుల ఫిర్యాదుతో ఆయ నపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆయన హైదరా బాద్ నుంచి తిరిగి రాగానే పరారీలో ఉన్నారని, మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని సీనియర్ పోలీసు అధి కారి ధ్రువీకరించారు. అయితే, తాము ఆయన్ని సురక్షితంగా ఉంచా మని. రిమాండ్ కోసం కోర్టు ముందు హాజ రుపరచనున్నామని ఆయన చెప్పారు.

## హౌరా హింసపై నివేదిక కోసం హైకోర్టు ఆదేశం

మార్చి 30న రామనవమి ఊరేగింపు సందర్భంగా హౌరాలోని శిబ్‌పూర్‌లో జరిగిన హింసాకాండపై సమగ్ర నివేదిక ను సమర్పించాలని కలకత్తా హైకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని సోమవారం ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికా రి హింసాకాండలో బాంబులు విసిరారని ఆరోపిస్తూ హింసపై ఎన్ఐఏ దర్యాప్తు కోరుతూ పిల్ దాఖలుచేశారు. ఆ ప్రాంతంలో భద్రతను నిర్ధారించడానికి కేంద్ర బలగాలను మోహరించాలని కూడా కోరా రు. శిబ్‌పూర్‌లో పరిస్థితి అదుపులోనే ఉందని రాష్ట్రం తరపున అడ్వకేట్ జనరల్ ఎస్ఎన్ ముఖర్జీ వాదనలు వినిపించారు. హౌరా నగరానికి ఆనుకుని ఉన్న ప్రాం తంలో శాంతి భద్రతలు నెలకొల్పేం దుకు తీసుకున్న చర్యలపై, ఘటనపై సమగ్ర నివేదికను ఏప్రిల్ 5న దాఖలు చేయాలని తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిం చింది. హింసా త్మక ఘటనలకు సంబం ధించిన సీసీటీ వీ, వీడియో ఫుటేజీలను సమర్పించాలని జస్టిస్ హిరణ్మయ్ భట్టాచార్యతో కూడిన ధర్మాసనం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్థానిక ప్రజలు ప్రభావితం కాకుండా పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వ్యాపారాలకు భద్రత కల్పించాలని కోర్టు పోలీసులను ఆదేశించింది. అవసరమైన మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది.

## ఇండోర్ ఆలయం వద్ద ఆక్రమణల తొలగింపు

ఇండోర్ ఆలయ విషాదం - మతపరమైన సముదాయం నుంచి ఆక్రమణలను తొలగించడానికి డ్రైవ్ ప్రారంభమైంది. విగ్రహాలను తరలించారు. ఇండోర్‌లోని ఒక ఆలయంలో స్టెప్‌వెల్ పైకప్పు కూలి 36 మంది ప్రాణాలు కోల్పోయిన నాలుగు రోజుల తరువాత, స్థానిక పరిపాలన సోమవారం ఉదయం మత సముదాయం నుంచి ఆక్రమణలు తొలగించి, దేవతా విగ్రహాలను మరొక మందిరానికి తరలించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

నేను భారత్‌తో దోస్తీ చేయాలని బాజ్వా కోరుకున్నారు. ఇందుకు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. మా మధ్య సంబంధాలు దెబ్బతినడానికి ఇది కూడా కారణమే" జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా పునరుద్ధరించిన తర్వాతే చర్చలు జరపాలనుకున్నాం. - ఇమ్రాన్‌ఖాన్



# నేడు ట్రంప్ లొంగుబాటు

## పటిష్ట భద్రతా చర్యలు

న్యూయార్క్ - పోర్న్ స్టార్‌తో సంబంధాల విషయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నేరారోపణకు సంబంధించి విచారణ కోసం మంగళవారం ఆయన న్యూయార్క్ కోర్టు ఎదుట హాజరు కానున్నారనే సమాచారంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం నాడు డోనాల్డ్ ట్రంప్ ప్రాసిక్యూటర్‌లకు లొంగిపోయే అవకాశం ఉన్నందున న్యూయార్క్ నగర పోలీసులు ట్రంప్ టవర్ చుట్టూ మెటల్ అడ్డంకులు ఏర్పాటు చేశారు. మాన్‌హాటన్ క్రిమినల్ కోర్ట్‌హౌస్ సమీపంలో రోడ్లను బ్లాక్ చేశారు. పోర్న్ స్టార్‌కి చెల్లించిన డబ్బుపై గ్రాండ్ జ్యూరీ విచారణలో అతని నేరారోపణ తర్వాత, మాజీ అధ్యక్షుడిని మంగళవారం మధ్యాహ్నం కోర్టులో హాజరుపరచనున్నారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న తొలి అమెరికా మాజీ అధ్యక్షుడు ఆయనే. రిపబ్లికన్ శాసనసభ్యుడు మార్జోరీ టేలర్ గ్రీన్‌తో సహా అగ్ర మద్దతుదారులు మంగళవారం న్యూయార్క్‌లో నిరసనకు యోచిస్తున్నారని తెలిసింది. కిమినల్ మరియు సుప్రీం కోర్టులకు నిలయమైన డౌన్‌టౌన్ కోర్ట్‌హౌస్, ట్రంప్ ఆశించిన హాజరు కంటే ముందే కొన్ని కోర్టు గదులను మూసివేయనున్నట్లు కోర్టు అధికారి తెలిపారు. న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎన్‌వైపీడీ) నగరానికి ఎటువంటి బెదిరింపులు లేవని చెప్పింది. ఆన్‌లైన్ తీవ్రవాదాన్ని పర్యవేక్షిస్తున్న సైట్ ఇంటెలిజెన్స్ గ్రూప్ ప్రకారం, కొంతమంది




సోషల్ మీడియా వినియోగదారులు మాన్హాటన్ డిస్ట్రిక్ట్ అటార్నీ ఆల్విన్ బ్రాగ్, ట్రంప్‌ను ఉరితీయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తాను గెలిచానని ట్రంప్ తప్పుగా పేర్కొన్న తర్వాత, అతని మద్దతుదారులు 2021 జనవరి 6న యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడిచేసి అల్లర్లు సృష్టించారు. అయినప్పటికీ చాలామంది ట్రంప్ మద్దతుదారులు బహిరంగ ప్రదర్శనల గురించి ఆన్‌లైన్‌లో హెచ్చరించారు. 'డిపార్ట్‌మెంట్ అవసరమైన విధంగా ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉంది .ప్రతి ఒక్కరూ తమ హక్కులను శాంతియుతంగా వినియోగించుకునేలా చూస్తుం'దని ఎన్‌వైపీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్ సోమవారం ఉదయం ఫ్లోరిడా నుంచి న్యూయార్క్‌కు వెళ్లి ట్రంప్ టవర్‌లో రాత్రి బసచేస్తారని, మంగళవారం తెల్లవారుజామున కోర్టు హౌస్‌కు చేరుకుంటారని ట్రంప్ సలహాదారు తెలిపారు.

## ఇటలీలో అధికారిక సమాచారంలో ఆంగ్లంపై నిషేధం



రోమ్ - అధికారిక కమ్యూనికేషన్‌లో ఇంగ్లీష్ వాడకాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాలని ఇటలీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రధాన మంత్రి జార్జియా మెలోని బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీ ప్రతిపాదించిన కొత్త చట్టం ప్రకారం, అధికారిక సమాచార మార్పిడిలో ఇంగ్లీష్, ఇతర విదేశీ పదాలను ఉపయోగించే ఇటాలియన్లకు 100,000 యూరోల (రూ. 82,46,550) వరకు జరిమానా విధిస్తారు. దిగువ ఛాంబర్ ఆఫ్ డిప్యూటీస్ సభ్యుడు ఫాబియో రాంపెల్లి ఈ బిల్లు ప్రవేశపెట్టగా ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ మద్దతు ఇచ్చారు. చట్టం ద్వారా అన్ని విదేశీ భాషలు చేర్చబడినప్పటికీ, ఇది ప్రత్యేకంగా 'ఆంగ్లోమానియా' లేదా ఆంగ్ల పదాల వినియోగాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఆంగ్లం వాడకం ఇటాలియన్ భాషను 'కించపరచడం, పాడుచేస్తోం'దని పేర్కొంది.

## ఫిన్లాండ్ ప్రధాని సన్నా మారిన్ పదవీచ్యుతి





హెల్సింకి - ఫిన్లాండ్ ప్రధాన కన్జర్వేటివ్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల్లో ఆదివారం తీవ్ర త్రిముఖ పోటీలో విజయం సాధించింది. మితవాద ప్రజాకర్షణవాదులు రెండో స్థానంలో నిలిచారు. ప్రధాన మంత్రి సన్నా మారిన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ మూడో స్థానంలో నిలిచింది. సెంటర్ రైట్ నేషనల్ కోయలిషన్ పార్టీ (ఎన్‌సీపీ) 20.8% ఓట్లతో అగ్రస్థానంలో నిలిచి అన్ని ఓట్లతో విజయం సాధించింది. తర్వాత మితవాద పాపులిస్ట్ పార్టీ ది ఫిన్స్ 20.1%, సోషల్ డెమోక్రాట్లు 19.9% సాధించారు.
మొదటి మూడు పార్టీలకు దాదాపు 20% ఓట్లు రావడంతో ఏ పార్టీ కూడా ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. నార్డిక్ దేశ పార్లమెంట్‌లోని 200 స్థానాలకు 22 పార్టీల నుంచి 2,400 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. 'ఈ ఫలితం ఆధారంగా ఫిన్లాండ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై జాతీయ కూటమి పార్టీ నాయకత్వంలో చర్చలు ప్రారంభమవుతా'యని పార్టీ నాయకుడు పెట్టెరి ఓర్పో తెలిపారు.

## విలన్‌తో మైత్రి వద్దు: జపాన్‌కు చైనా సలహా



బీజింగ్ - చైనాకు వ్యతిరేకంగా యుఎస్ టెక్ ఆంక్షలకు జపాన్ మద్దతు ఇవ్వడాన్ని బీజింగ్ తప్పుపట్టింది. ఇతరులకు చెడు చేయడానికి ఒక విలన్‌కు మద్దతునిచ్చే సాహసం వద్దని జపాన్ విదేశాంగ మంత్రి యోషిమాసా హయాషినికి చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ కోరారు. చెడు తలపెట్టే విలన్‌కు సాయం చేయవద్దని క్విన్ చెప్పారు. గతంలో జపాన్‌కు చెందిన సెమీకండక్టర్ పరిశ్రమను క్రూరంగా అణచివేసేందుకు బెదిరింపు వ్యూహాలు పన్నిన అమెరికా ఇప్పుడు చైనాకు వ్యతిరేకంగా పాత వ్యూహాలను పునరావృతం చేస్తోందని ఆయన ఆరోపించారు.

## ఉమ్రా కోసం నవాజ్‌కు సౌదీ ఆహ్వానం

ఇస్లామాబాద్ - పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ మరియు ప్రస్తుత ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లను రాజ కుటుంబం సౌదీ అరేబియాకు ఆహ్వానించింది. నవాజ్ షరీఫ్ గత 10 రోజులుగా సౌదీ అరేబియాలో రాయల్ గెస్ట్‌గా ఉన్నారు. యు.కె., ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల డాలర్ల విలువైన ఆస్తులు, కంపెనీలను బహిర్గతం చేయలేదనే ఆరోపణలపై కేసులు ఎదుర్కొంటున్న షరీఫ్‌కు సౌదీ అరేబియా రాజకుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయని వార్తా సంస్థలు నివేదించాయి. నవాజ్ షరీఫ్ 2019 నవంబర్ నుంచి వైద్య కారణాలతో లండన్‌లో స్వయం ప్రవాసంలో ఉన్నారు. కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఏప్రిల్ 11న ప్రత్యేక విమానంలో సౌదీ అరేబియాకు నవాజ్ బయలుదేరుతారు. మూడుసార్లు మాజీ ప్రధాని పదవిని కొనసాగించకుండా జీవితకాలం నిషేధించబడ్డారు. మూడుసార్లు ప్రధాని పదవి నిర్వహించిన ఆయనపై జీవితకాల నిషేధం ఉంది.

## బెలారస్ సమీపంలో రష్యా అణ్వాయుధం

టాలిన్ - బెలారస్ సరిహద్దులో రష్యా అణ్వాయుధాలతో పొంచివుంది. ఇది కేవలం ఉక్రెయిన్‌కు హెచ్చరికే కాకుండా మొత్త పశ్చిమదేశాలకు హెచ్చరికగా చెప్పుకోవాలి. అణుముప్పును బయటకు వెల్లడించడం ద్వారా తనను వ్యతిరేకిస్తున్న వారందరికీ హెచ్చరించేందుకు, బెదిరించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజా ఎత్తుగడ వేవారని భావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధంపై రష్యా, పశ్చిమ దేశాల మధ్య ఉత్పన్నమవుతున్న ఉద్రిక్తతల మధ్య బెలారస్‌లోని రష్యా రాయబారి ఆదివారం అణ్వాయుధాల మోహరింపు గురించి ధ్రువీకరించారు. రాయబారి బోరిస్ గ్రిజ్లోవ్ వ్యాఖ్యల ప్రకారం, పొరుగు, మిత్రదేశాల భూభాగంలో వ్యూహాత్మక అణ్వాయుధాలను ఉంచే ప్రణాళికల గురించి పుతిన్ ఇటీవలి ప్రకటనను అనుసరించింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వకుండా పాశ్చాత్య దేశాలను నిరుత్సాహపరిచేందుకు అణు ముప్పును ఆపివేయడానికి రష్యా నాయకుడు చేసిన మరో ప్రయత్నంగా ఈ మోహరింపును భావించాలి. బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాల నిల్వ సౌకర్యాల నిర్మాణం జూలై 1 నాటికి పూర్తవుతుందని పుతిన్ చెప్పారు. బెలారసియన్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను మోసుకెళ్లే సామర్థ్యాన్ని కలిగి ఉండటానికి రష్యా ఆధునీకరించడానికి సహాయం చేసిందని చెప్పారు.

## రష్యన్ కేఫ్‌లో పేలుడు: మిలిటరీ బ్లాగర్ మృతి



మాస్కో - రష్యన్ కేఫ్‌లో పేలుడు సంభవించి ప్రముఖ మిలిటరీ బ్లాగర్ మృతి చెందాడు. రష్యన్ మీడియా, మిలిటరీ బ్లాగర్లు టాటర్స్కీ ప్రజలతో సమావేశమవుతుండగా, ఒక మహిళ అతనికి అతని ప్రతిమతో కూడిన పెట్టెను అందించింది. ఆ పెట్టెలో అమర్చిన బాంబు పేలడంతో బ్లాగర్ మరణించాడు. బ్లాగర్ ఉక్రెయిన్‌లో యుద్ధానికి మద్దతుదారుడు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని చారిత్రాత్మక నడిబొడ్డున ఉన్న నెవా నది ఒడ్డున ఉన్న కేఫ్‌లో అ ఘటన జరిగింది. ఈ పేలుడులో దాదాపు 30 మంది గాయపడ్డారని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/



వేసవి వేడి నుంచి ఉపశమనం పొందడం కోసం ఉసిరి రసం తాగడం మంచిది. ఉసిరి రసం కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు వైద్యులు.



# ఆరోగ్య 'చిరు'లు

## చిరుధాన్యాలతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

ప్రాచీన భారతంలో సంప్రదాయ వంటకాల్లో కీలకమైన చిరు ధాన్యాలు ఆపై పలు కారణాలతో కనుమరుగవగా మళ్లీ భారత ఆహార ప్రధాన స్రవంతితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇవి అందరి ఆహారంలో భాగమవుతున్నాయి. ఆరోగ్య ప్రదాయినిగా పేరొందిన చిరుధాన్యాల వాడకాన్ని పెంపొందించేందుకు ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. తక్కువ నీటి వినియోగంతో తక్కువ విస్తీర్ణంలోనూ చిరుధాన్యాల సాగుకు అనుకూలం కావడంతో వీటి సాగు విస్తీర్ణం ఏటికేడు పెరుగుతున్నది. భారత్‌లో తొమ్మిది రకాల చిరుధాన్యాలను సాగుచేస్తున్నారు. జొన్నలు, రాగులు, సజ్జలు, అరికెలు, సామలు వంటి ఎన్నో రకాలను పండిస్తున్నారు. మిల్లెట్స్ గ్లుటెన్ రహితమే కాకుండా వాటిలో అత్యధికంగా ఐరన్, క్యాల్షియంతో పాటు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తపోటు, మధుమేహంతో బాధపడేవారికి చిరుధాన్యాలు సరైన ఆహారమని ప్రముఖ పోషకాహార నిపుణులు వెల్లడించారు. 100 గ్రాముల రాగిలో 344మిల్లీగ్రాముల క్యాల్షియం ఉంటుందని ఇది బియ్యంలో కేవలం 33గ్రాములు కాగా, గోధుమల్లో కేవలం 30 మిల్లీ గ్రాములని చెప్పారు. చిరుధాన్యాలతో బరువు తగ్గుదల, గ్లూకోజ్ లెవెల్స్ నియంత్రణ, గుండె ఆరోగ్యానికి మేలు, క్యాన్సర్ కణాలతో పోరాటం, కండరాల బలోపేతం, నిద్రలేమికి చెక్, రోగ నిరోధక శక్తి బలోపేతం వంటి ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఆరోగ్య చిట్కాలు

**1** మనం తీసుకున్న ఆహారం జీర్ణం కానప్పుడు నోట్లో ఓ రెండు లవంగాలు వేసుకుంటే ప్రయోజనం ఉంటుంది. వికారం లాంటివి కూడా పోతాయి.



**2** తలనొప్పి రోజూ భరించలేనిదిగా విసిగిస్తుంటే రోజూ రెండు లవంగాలు తినడంతో ఉపశమనం లభిస్తుంది. పైగా లవంగాలు రక్తపోటును, మధుమేహాన్ని కూడా అదుపులో ఉంచుతాయి.



**3** జలుబు, దగ్గు లాంటి సమస్యలకు లవంగం మంచి మందు. నోట్లో ఓ లవంగం వేసుకుని చప్పరిస్తూ ఉంటే ఈ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేగాక లవంగాలను రోజూ తినడం వల్ల శరీరంలోని విషపదార్థాలన్నీ బయటకు పోతాయి.

### హెల్ప్ డెస్క్

## కొవిడ్ పేషెంట్లు యాంటీ బయాటిక్స్ వాడొద్దు : కేంద్రం

కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. కొవిడ్ బారిన పడిన పెద్దల చికిత్సకు లోపినావిర్-రిటోనావిర్, హైడ్రాక్సిక్లోరోక్విన్, ఐవెర్‌మెక్టిన్, మోల్నుపిరవిర్, ఫావిపిరావిర్, అజిత్రోమైసిన్, డాక్సీసైక్లిన్ ఔషధాలు వినియోగించవద్దని ఆదేశాలిచ్చింది. బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ఉంటే తప్ప యాంటీ బయాటిక్స్ వాడొద్దని సూచించింది. ప్లాస్మా థెరఫీ కూడా చేయవద్దని సూచించింది. వ్యాధి తీవ్రత మధ్యస్తంగా లేదా తీవ్రంగా ఉంటే, రోగి ఆక్సిజన్ సహాయంతో ఉంటే ఐదు రోజుల పాటు రెమెడిసివిర్ వాడొచ్చని పేర్కొన్నది. వ్యాధి లక్షణాలు ప్రారంభమైన 10 రోజుల్లోపే వినియోగించాలని, ఐఎంవీ, ఎక్మో మీద ఉన్న వారికి ఇవ్వొద్దని సూచించింది. ఐసీయూలో చేర్చిన 24-48 గంటల్లో టోసిలిజుమాబ్ వినియోగించవచ్చని సూచించింది.

## పెరుగుతున్న కరోనా కేసులు

కరోనా వైరస్ మరోసారి వేగంగా ప్రబలుతోంది. 2023లో ఒక్కరోజులో అత్యధికంగా గత 24 గంటల్లో ఏకంగా 3824 కొవిడ్-19 కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. హెచ్3ఎన్2 ఇన్ఫ్లుయంజా కేసులు వ్యాప్తి చెందడంతో భారత్‌లో గత కొద్దిరోజులుగా తాజా కొవిడ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కొవిడ్-19 రికవరీ రేటు ప్రస్తుతం 98.77 శాతంగా ఉండటం కొంత ఊరట ఇస్తోందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇక కొవిడ్-19తో బాధపడుతూ గడిచిన 24 గంటల్లో ఢిల్లీ, హర్యానా, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఒక్కరేసి చొప్పున నలుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారు. ఇక కరోనా కేసుల పెరుగుదలతో తమిళనాడు వంటి పలు రాష్ట్రాలు ఆస్పత్రుల్లో మాస్క్ ధరించడాన్ని తప్పనిసరి చేశాయి. మరోవైపు కరోనా పరీక్షలు, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన మార్గదర్శకాల్లో కోరింది. ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో కొవిడ్-19 కట్టడికి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను సిద్ధం చేశారు. ఫ్రంట్‌లైన్ వర్కర్లను వైద్యాధికారులు అప్రమత్తం చేశారు. మరోవైపు పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 న్యూ వేరియంట్లను పసిగట్టేందుకు అన్ని పాజిటివ్ శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్సింగ్ చేపడుతున్నారు.





చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/



యష్.. అయితే ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్‌లో తన కొత్త సినిమా చేయాల్సిఉంది. దాదాపు రూ.400 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకు దర్శకుడిగా శంకర్‌ను ఎంచుకున్నారని సమాచారం.





**25**

బలగం సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌లకు లాభాల పంట పడింది. రూ.2 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా రూ.25 కోట్ల లాభాలు తెచ్చిపెట్టింది.



## ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, బాధలనూ చూశా..

'శాకుంతలం' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు సామ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. 'విడాకులు తీసుకున్నప్పుడు తనపై వచ్చిన ట్రోల్స్ గురించి అడగ్గా.. "ఆ సమయంలో నేను.. నా మనసుకు నచ్చినట్లు రియాక్ట్ అయ్యానంతే. అప్పుడు నాకు మద్దతుగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని సమంత తెలిపారు. "స్వతంత్ర భావాలు కలిగిన బలమైన మహిళగా మీరందరూ నన్ను అభివర్ణించవచ్చు. కానీ, నన్ను నేను అలా అనుకోవడం లేదు. నేనూ ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, బాధలనూ చూశా. 'నాకు మంచే జరుగుతుందా?' అంటూ రోజూ మా అమ్మని అడుగుతూనే ఉండేదాన్ని. క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు చీకటి రోజులు చూశా. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తుండేవి. ఆ ఆలోచనలు నన్ను నాశనం చేయకూడదని నిర్ణయించుకున్నా, ముందుకు అడుగు వేశా. కుటుంబసభ్యులు, స్నేహితులు నా వెంటే ఉన్నారు. వాళ్ల వల్లే నేను ఇప్పుడు ఇక్కడ ఉన్నాను" అని వివరించారు.

## రూ.5కోట్ల భారీ బడ్జెట్‌తో బాలయ్య పాట

అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలకృష్ణ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, హరీష్ పెద్ది సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్ కథానాయిక. శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా కోసం రూ.5కోట్ల ఖర్చుతో ఓ పాటను తెరకెక్కిస్తోంది చిత్ర బృందం. గణేశు డిపై సాగే ఈ గీతం కోసం రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇప్పుడా సెట్‌లోనే బాలయ్య, శ్రీలీలపై ఎంతో గ్రాండ్‌గా ఈ పాటను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో తెరకెక్కుతున్న పాట ఇదని, తమన్ బాణీలు, శేఖర్ మాస్టర్ నృత్యరీతులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## టీ20ల్లో చాహల్ అరుదైన రికార్డు..

స్పిన్ బౌలర్ యుజువేంద్ర చాహల్ టీ20ల్లో అరుదైన రికార్డు అందుకున్న ఇండియన్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు అతను టీ20 మ్యాచుల్లో 300 వికెట్లు తీశాడు. ఆదివారం ఐపీఎల్‌లో హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ మైలురాయి అందుకున్నాడు. రాజస్థాన్ జట్టు తరపున ఆడుతున్న చాహల్ తన స్పిన్ మాయాజాలంతో బ్యాటర్లను స్టన్ చేస్తున్నాడు. సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 4 వికెట్లు తీసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో బ్రూక్స్‌ను ఔట్ చేసిన తర్వాత 300 వికెట్ల మార్క్‌ను అతను దాటేశాడు

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ x గుజరాత్
(రా.7.30 నుంచి)

# తెలుగుతేజం అద్భుత ఇన్నింగ్స్

## సహచరులు వెనదిరుగుతున్నా ఒంటరి పోరాటం



తెలుగబ్బాయి తిలక్ వర్మ మరోసారి అదరగొట్టాడు. గతేడాది ఫామ్‌ను కొనసాగిస్తూ ఐపీఎల్ 16 సీజన్ ఆరంభ మ్యాచ్‌లో చెలరేగాడీ ముంబై బ్యాటర్. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 46 బంతుల్లోనే 84 పరుగుల చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సునామీ ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. 9 ఓవర్లలో 48 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన స్థితిలో క్రీజులోకి వచ్చిన తిలక్ ఆరంభంలో వికెట్‌ను కాపాడుకుంటూ నిలకడగా ఆడాడు. నేహల్ వదేరా (13 బంతుల్లో 21) కలిసి ఐదో వికెట్‌కు 50 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దాడు. ఆతర్వాత వదేరా ఔటైనా తిలక్ దూకుడు కొనసాగించాడు. సహచరులు ఒక్కొక్కరు వెనదిరుగుతున్నా ఒంటరి పోరాటం కొనసాగించాడు. ఇక చివరి ఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హర్షల్ పటేల్, ఆకాశ్ దీప్‌లను లక్ష్యంగా చేసుకుని బౌండరీల వర్షం కురిపించాడు. 17.1 ఓవర్లలో 7 వికెట్ కోల్పోయినప్పుడు ముంబై స్కోరు 123 పరుగులే. ఈ పరిస్థితిలో జట్టు స్కోరు 150 పరుగులు దాటడం కష్టమేననిపించింది. అయితే అర్షద్‌తో జట్టు స్కోరును పరుగులు పెట్టించాడు తిలక్. దీంతో ముంబై 171 పరుగులు చేసింది. కాగా తిలక్ వర్మ హైదరాబాద్ రంజీ ఆటగాడు. అతని తండ్రి ఓ ఎలక్ట్రీషియన్. ఆరంభంలో టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు తిలక్. కుమారుడిలోని ట్యాలెంట్ ను చూసి తండ్రి కూడా ప్రోత్సహించాడు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా అకాడమీలో చేర్పించాడు. ఐపీఎల్‌లో గత సీజన్ లోనూ ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించి అద్భుతంగా ఆడాడు తిలక్. గత సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అతను 14 మ్యాచ్‌ల్లో 397 పరుగులు చేశాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. అందుకే ముంబై పట్టు బట్టి మరీ రిటైన్ చేసుకుంది తెలుగు తేజాన్ని. ఆ నమ్మకాన్ని నిలబెడుతూ ఆరంభ మ్యాచ్‌లోనే చెలరేగాడు తిలక్.



# తమ్మినేని సీతారాం ఎల్.ఎల్.బి అడ్మిషన్ పై విచారణ జరపాలి

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు డిగ్రీ లేకుండా మూడు సంవత్సరాల ఎల్ ఎల్ బి కోర్సులో ఎలా అడ్మిషన్ ఇచ్చారో విచారణ జరపాలని డిగ్రీ లేకుండా తమ్మినేని సీతారాం అడ్మిషన్ కు సహకరించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరింది. మహాత్మా గాంధీ లా కాలేజ్ లో జరిగే అక్రమాలపై విచారణ జరిపించాలని. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి విచారణ జరిపి సూత్రధారులు, పాత్రధారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై అత్యున్నత స్థాయి విచారణ జరిపి ఇలాంటి అక్రమాలు ఇంకెన్ని జరిగాయి, ఇంకెంతమంది ఇలా అనర్హులు అడ్వకేట్ లు అయ్యారో తేల్చాలని కమిటీ కోరింది. మళ్లీ ఇటువంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని వైస్ ఛాన్సలర్ కమిటీకి హామీ ఇచ్చారు.

# ఇసుక మాఫియా ను అరికట్టాలి

### మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య

### ఇసుక అక్రమ రవాణాపై తెలుగుదేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా నుండి తెలంగాణ కి ప్రతిరోజు వందల సంఖ్యలో లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సోమవారం తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో తెలుగుదేశం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలకు ఉచితగా ఉచితంగా ఇసుకను అందిస్తే నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందవలసిన ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారని, ఈ ఇసుక మాఫియాలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు అధికారులు అండదండల పుష్కలంగా ఉన్నాయని,అన్నారు. వెంటనే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట నగర అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,తెలుగుదేశం నాయకులు చిట్టూరి రమేష్ నెల్లూరు శ్రీను పెద్ది రామారావు కనకాల నారాయణ దొడ్డ గోపాలరావు,మైనేని రవికుమార్, దితిరాల వెంకటేశ్వలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టిడిపిలో చేరిన మహిళా నాయకురాళ్లు

పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భవన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ గారి సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ నుంచి వివిధ పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయంలో బీసీలకు స్థానిక సంస్థలలో మొదటి సారిగా రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. వీటి వల్ల వెనుకబడిన వర్గాలు నాయకులుగా ఎదిగారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో నాయకులుగా తయారైన వారు అన్ని పార్టీలలో ఉన్నారని అన్నారు. ఖమ్మం సభ, తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ప్రతినిధుల సభలను విజయవంతంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, వార్డు వరకు శ్రేణులు కరపత్రాల ఇంటింటికి తీసుకెళ్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం



పార్టీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు పొలంపల్లి అశోక్, కనకాల సాంబశివరావు, మెట్టుగాని శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీలో చేరిన వారు: వల్లభనేని జాహ్నవి, సుజాత, సురేఖ, సుమ, ఎం. లక్ష్మీ, జె. వినోద్, రామకృష్ణ, వీరాచారి తదితరులున్నారు.

## నాంపల్లి ' బార్ ' అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కి కాసాని సన్మానం



నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో 975 ఓట్ల మెజార్టీతో జనరల్ సెక్రటరీగా అడ్వకేట్ సాకరి శ్రీనివాస్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా సోమవారం ఎన్టీఆర్ భవన్ లో సాకరి శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సాకరి శ్రీనివాస్ ముదిరాజ్ ను కాసాని జ్ఞానేశ్వర్ అభినందించి, ఆశీర్వాదం అందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, టీటీడీపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు పొలంపల్లి అశోక్, మండూరి సాంబశివరావు, రవీంద్రా చారి, డాక్టర్ ఏ ఎస్ రావు, వెజెండ్ల కిషోర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో



అశ్వారావుపేట నియోజకవర్గంలో



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో



కూకట్ పల్లి నియోజకవర్గం లో చలివేంద్రాన్ని ప్రారంభించిన టిటిడిపి ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని.



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, "తెలుగు యువత, మల్కాజ్‌గిరి పార్లమెంట్" కార్యదర్శి కానుగంటి ఓం కుమార్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని "స్వేచ్ఛ ఫౌండేషన్" లో అనాథ పిల్లలకు, పుస్తకాలు, పెన్సిల్‌లు తదితర స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు.